WANTED

**జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.**

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

**సంప్రదించాల్సిన నెంబర్లు:**
**9492580091**



Facebook.varadhinews

# వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:1
సంచిక:22
బుధవారం,
25.09.2024




## లెబనాన్‌పై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్..

- హిజ్బొల్లా స్థావరాలే లక్ష్యంగా వైమానిక దాడులు
- రెండు రోజుల్లోనే 558 మంది మృతి

2 లో

## ముడా కేసులో సిద్ధరామయ్యకు షాక్

- గవర్నర్ ఆదేశాలను సమర్థించిన హైకోర్ట్
- కర్ణాటక సీఎంపై విచారణకు అనుమతి

2 లో

హైదరాబాద్‌లో ఆక్రమిత చెరువులు, నాలాలతో పాటు మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే అర్హులైన పేదల వివరాలను సేకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అర్హులైన పేదలకు భరోసా కల్పించేందుకు తప్పకుండా ప్రయత్నం చేయాలని అధికారులకు సూచించారు. అర్హులైన పేద కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉండకూడదని, వారికి డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించాలని లేదా ఇతర ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు నిర్వాసితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# బఫర్ జోన్ నిర్వాసితులకు.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు

- అర్హులైన పేదల వివరాలు సేకరించాలి
- కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉండకూడదు
- 3 జిల్లాల పరిధిలో 16,002 ఇళ్లు కేటాయిస్తూ జీవో
- చెరువుల వద్ద సీసీ కెమెరాలు
- దసరా లోపు మెట్రో విస్తరణ
- రూట్‌క్ డీపీఆర్ సిద్ధం చేయండి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు



**వారధి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో 16,002 ఇళ్లను కేటాయిస్తూ జీవో ఇచ్చింది. మూసీ రివర్ బెడ్, బఫర్ జోన్‌లో ఉన్న నిర్మాణాలను తొలగించి, నిర్వాసితులకు పునరావాసం కింద వీటిని ఇవ్వనున్నారు. ఇప్పటికే నిర్వహించిన సర్వే ప్రకారం 10,200 మంది నిర్వాసితులు కానున్నట్లు అధికారులు గుర్తించారు. ముందుగా మూసీ రివర్ బెడ్‌లో ఉన్న 1600 నిర్మాణాలను తొలగించి అక్కడ ఉన్న వారిని తరలిస్తారు. మూసీ బఫర్ జోన్‌లో నివసిస్తున్న వారికి భూసేకరణ, పునరావాస చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్మాణ ఖర్చులతో పాటు పట్టా ఉంటే భూమి విలువను చెల్లించడంతో పాటు డబుల్ బెడ్ రూం ఇంటిని ఇవ్వనున్నారు. నిర్వాసితులను సంప్రదించి పునరావాసం కల్పించే ప్రక్రియను కలెక్టర్లు బుధవారం ప్రారంభించనున్నారు. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారుల బృందాలు బుధవారం ఇంటింటికి వెళ్లి అక్కడున్న ప్రజలకు, ఎక్కడెక్కడ డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించారో వివరిస్తారు.

**దసరాలోపు మెట్రో విస్తరణకు డీపీఆర్**

ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గానికి సంబంధించి పూర్తి స్థాయి నివేదికను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓల్డ్ సిటీ మెట్రో విస్తరణ పనులను వేగంగా చేపట్టాలని చెప్పారు. మెట్రో మార్గాలకు సంబంధించిన భూసేకరణ, ఇతర అడ్డంకులుంటే అధికారులు వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించి, పరిష్కరించాలని సూచించారు. ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్, ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్టతో పాటు మెట్రో విస్తరణకు సంబంధించి పలు అంశాలను ఈ సందర్భంగా అధికారులు సీఎంకు వివరించారు. దసరాలోపు మెట్రో విస్తరణ రూట్‌కు సంబంధించి పూర్తిస్థాయి డీపీఆర్‌ను సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించాలని సీఎం చెప్పారు. జూబ్లీ హిల్స్‌లో నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్, హైదరాబాద్ మెట్రో రైలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్, మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### చెరువుల వద్ద సీసీకెమెరాలు


ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణను బాధ్యతగా చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని కాపాడుకోవాల్సిన అవశ్యాన్ని గుర్తు చేశారు. ఇకపై చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా సిటీలో ఉన్న అన్ని చెరువుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని చెప్పారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటలు, నాలాలు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను గుర్తించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ సిటీలో అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రతీ చెరువు, నాలాల ఆక్రమణల వివరాలు సేకరించాలన్నారు. వీటికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే సమయంలో నిజమైన, అర్హులైన పేదలకు నష్టం జరగకుండా ప్రభుత్వం చేపట్టే చర్యలుండాలని అప్రమత్తం చేశారు.



## సృజనాత్మకతకు అంతరిక్షమే హద్దు

- అతి తక్కువ బడ్జెట్‌తో భారత్ అంతరిక్ష విజయాలు
- కార్టూన్లు అంటే నాకు చాలా ఇష్టం
- కొత్త కార్టూనిస్టులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత సీనియర్లదే
- స్పేస్ టూన్ కార్టూన్ ఎగ్జిబిషన్‌లో ఇస్రో చైర్మన్ సోమనాథ్
- కార్టూనిస్టులకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ
- కార్టూన్లు అంటే అందరికీ ఇష్టమే
- మంత్రి జూపల్లి కృష్ణారావు

2 లో



## మేడిగడ్డ కుంగడానికి కారణమెవరు..?

- కాళేశ్వరం డిజైన్లను ఎవరు తయారు చేశారు
- నిర్మాణానికి ముందు సైట్ పరీక్షలు చేశారా
- ఇంజనీర్లపై జస్టిస్ పీసీ ఘోష్ విచారణ

2 లో

## సీఎం అన్నకో న్యాయం.. గరీబోళ్లకు మరొక న్యాయమా?

- హైడ్రాకు చట్టం లేదు, చుట్టరికం మాత్రమే
- పార్టీని వీడిని ఎమ్మెల్యేల బతుకు జుబ్లీ బస్టాండే
- శేరిలింగంపల్లిలో ఉప ఎన్నిక ఖాయం
- పార్టీని మోసం చేసిన వారికి బుద్ధి చెప్పాల్సిందే
- కేసీఆర్ విలువ ఏమిటో ఇప్పుడు ప్రజలకు తెలుస్తోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**వారధి, స్టేట్ బ్యూరో:**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదన్న ఆలోచనతో హైదరాబాద్ ప్రజలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగబట్టారని, అందుకే పేదలు, మధ్యతరగతి వారిని టార్గెట్ చేసి బుల్‌డోజర్లు పంపుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గ నేతల సమావేశంలో కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,



2 లో



## సీఎం రేవంత్ విచారణకు రావాలి

- అక్టోబర్ 16న కోర్టులో హాజరవ్వాలి
- ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం
- ఆదేశాలు జారీ చేసిన నాంపల్లి కోర్టు

**వారధి, స్టేట్ బ్యూరో:** ఓటుకు నోటు వ్యవహారానికి సంబంధించిన ఈడీ కేసులో అక్టోబర్ 16న విచారణకు హాజరు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీచేసింది. నాంపల్లి మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టులో ఇవాళ జరిగిన విచారణకు నిందితుడు మత్తయ్య జెరూసలేం హాజరు కాగా రేవంత్ రెడ్డి, ఉదయ్ సింహా, వేం కృష్ణకీర్తన్, సండ్ర వెంకట వీరయ్య,

3 లో

## ఆరేళ్ల చిన్నారిపై.. పీఈటీ టీచర్ లైంగి దాడి..

- కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత
- స్కూల్ ఎదుట తల్లిదండ్రులు, స్థానికుల ఆందోళన
- లాఠీచార్జ్ చేసి చెదరగొట్టిన పోలీసులు
- పోలీసులపై రాళ్లు రువ్విన ఆందోళనకారులు
- సీఐ తలకు గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- తోపులాటలో విరిగిన హెడ్ కానిస్టేబుల్ కాలు
- పీఈటీ టీచర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**వారధి,, హైదరాబాద్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. పట్టణంలోని జీవన్‌దాన్ పాఠశాలలో సభ్య సమాజం తలదించుకునేలా.. యూకేజీ చదివే ఆరేళ్ల చిన్నారిపై పీఈటీ టీచర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. తనను రూమ్‌లో బంధించి పీఈటీ టీచర్ నాగరాజు అసభ్యంగా

3 లో



## మహిళా జర్నలిస్టులకు అండగా ఉంటాం..

- వారి సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తా
- త్వరలో హైదరాబాద్‌లో మహిళా జర్నలిస్టుల వర్క్‌షాప్
- మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి

2 లో



## లెబనాన్‌పై విరుచుకుపడుతున్న
# ఇజ్రాయెల్..

- హిజ్బొల్లా స్థావరాలే లక్ష్యంగా వైమానిక దాడులు
- రెండు రోజుల్లోనే 558 మంది మృతి

**వారధి న్యూస్, న్యూఢిల్లీ:**
లెబనాన్‌పై వరుసగా ఐదో రోజూ ఇజ్రాయెల్ విరుచుకుపడింది. లెబనాన్ రాజధాని బీరూట్ సమీపంలో హిజ్బొల్లా స్థావరాలే లక్ష్యంగా వైమాణిక దాడి చేసింది. హిజ్బొల్లా మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు చేసినట్టు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. దీంతో రెండు రోజుల్లోనే ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన వారి సంఖ్య 558కి చేరుకుంది. ఇందులో 50 మంది పిల్లలు, 94 మంది మహిళలు ఉన్నారు. మరో 1,835 మంది గాయపడ్డారని లెబనాన్ ఆరోగ్య మంత్రి ఫిరాస్ అబియాడ్ వెల్లడించారు. 2006లో ఇజ్రాయెల్‌లెబనాన్ యుద్ధం తర్వాత ఇదే అతిపెద్ద దాడి కావడం గమనార్హం. 2006లో ఒక నెలపాటు జరిగిన ఘర్షణలో 1,000 మంది లెబనాన్ పౌరులు మరణించారు. ప్రస్తుతం లెబనాన్‌లో ఈ నెల 25 వరకు పాఠశాలలు, కళాశాలలు మూసివేశారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు లెబనాన్ నుంచి ఎదురుదాడి జరుగుతుందన్న సమాచారంతో ఇజ్రాయెల్‌లో వారం రోజుల పాటు ఎమర్జెన్సీ విధించారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్(ఐడీఎఫ్) లెఫ్ట్‌నెంట్ జనరల్ హెర్జి హాలేవి మాట్లాడుతూ.. లెబనాన్‌లో తదుపరి దశల కోసం సైన్యం సిద్ధమవుతోందని తెలిపారు.

# సీఎం అన్నకో న్యాయం.. గరీబోళ్లకు మరొక న్యాయమా?

**తరువాయిభాగం**
ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, మాధవరం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డికి ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయమా అని ప్రశ్నించారు. సినీ నటుడు నాగార్జున ఎన్ కన్వెన్షన్‌కు అనుమతి ఇచ్చింది కాంగ్రెస్ హయాంలో కాదా అని అడిగారు. ఎన్ కన్వెన్షన్‌కు తమ హయాంలో నోటీసులిస్తే నాగార్జున హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ అయ్యప్ప సొసైటీలో తిరుపతి రెడ్డి టాక్స్ నడుస్తోందని, అది సెటిల్మెంట్‌ల అడ్డా అని అరికెపూడి గాంధీ తనకు చెప్పారని కేటీఆర్ తెలిపారు.

**హైడ్రాకు చట్టం లేదు, చుట్టరికం మాత్రమే**
రేవంత్ రెడ్డి చిట్టినాయుడు అయితే ఆయనకు ఏడుగురు సోదరులు అన్న కేటీఆర్, పొంగులేటి, పట్నం మహేందర్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతల ఫాంహౌస్‌లు ఎందుకు కూల్చలేదని ప్రశ్నించారు. హైడ్రాతో గూడు కోల్పోయిన పేదలకు 40వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైడ్రాకు చట్టం లేదని, చుట్టరికం మాత్రమే ఉందని కేటీఆర్ అన్నారు. అక్రమాలన్నీ తవ్వితే బయటకు వచ్చేది కాంగ్రెస్ నేతల కుంభకోణాలు, లంబకోణాలే అని పేర్కొన్నారు. పేదల ఇండ్లు కూలుస్తున్నారు కానీ వారికి అనుమతులు ఇచ్చిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని కేటీఆర్ అడిగారు.

**శేరిలింగంపల్లిలో ఉపఎన్నిక ఖాయం**
రైతు భరోసా కాదు ముఖ్యమంత్రి కుర్చీకే భరోసా లేదన్న ఆయన, నల్గొండ బాంబా, ఖమ్మం బాంబా అన్న భయంతో తొమ్మిది నెలలుగా రేవంత్ రెడ్డి ఉన్నారని ఎద్దేవా చేశారు. మంత్రి శ్రీధర్ బాబు అతి తెలివితో మాట్లాడుతున్నారని, అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌లోనే ఉంటే కాంగ్రెస్ కండువా కప్పిన సన్నాసి ఎవరని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన దౌర్భాగ్యులు ఎవరని ప్రశ్నించారు. శేరిలింగంపల్లిలో ఉపఎన్నిక రావడం ఖాయమని, పార్టీని మోసం చేసిన వారికి మనమంతా బుద్ధి చెప్పాల్సిందేనని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ వాళ్లేనని సీఎం ధైర్యంగా ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌ను వీడిన ఎమ్మెల్యేల బతుకు జూబ్లీ బస్టాండ్ అయిందన్న కేటీఆర్, డైవర్షన్ పాలిటిక్స్‌తో ఎక్కువ కాలం రాజకీయాలు నడవవని అన్నారు. కేసీఆర్ విలువ ఏమిటో ప్రజలకు ఇప్పుడిప్పుడే తెలుస్తోందని, ఎక్కడ పోయి ఎవరిని కదిలించినా అయ్యో తప్పు చేసి కేసీఆర్‌ను ఓడగొట్టుకున్నామన్న వేదన వినిపిస్తోందని మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కేసీఆర్ హయాంలో రోజూ ఎక్కడో ఒక శంకుస్థాపన, ప్రారంభోత్సవం ఉండేదని, ఇప్పుడు 9 నెలలు దాటినా ఎక్కడా అభివృద్ధి ఊసేలేదని అన్నారు.



# మహిళా జర్నలిస్టులకు అండగా ఉంటాం..

**వారధి, స్టేట్ బ్యూరో:** రాష్ట్రంలో మహిళా జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. మంగళవారం నాడు బషీర్‌బాగ్ లోని దేశోద్ధారక భవన్‌లో జరిగిన మహిళా జర్నలిస్టుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మీడియా రంగంలో పనిచేస్తున్న మహిళా జర్నలిస్టుల కోసం, వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టంలో ప్రత్యేక సౌకర్యాలు, రక్షణ కల్పించాలనే అమెండ్‌మెంట్స్ ఉన్నాయని, వాటిని యాజమాన్యాలు ఎంతవరకు అమలుపరుస్తున్నారనే విషయంలో ఆరాతీస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల కోసం అమలు చేసే సంక్షేమ పథకాల్లో, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక కోటా కోసం కృషి చేస్తానని శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. అక్రెడిటేషన్ కార్డులతో సంబంధం లేకుండా, వృత్తిలో సీనియారిటీ ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు అందించేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. మీడియా సంస్థల్లో ఆయా విభాగాల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు ఐక్యమై, వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తున్నట్లుగా, మహిళా జర్నలిస్టులు కూడా సంఘటితంగా ముందుకురావాలని ఆయన సూచించారు. త్వరలో హైదరాబాద్ వేదికగా, జాతీయ స్థాయి మహిళా జర్నలిస్టుల వర్క్‌షాప్ నిర్వహించేందుకు ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ మాట్లాడుతూ మహిళా జర్నలిస్టుల భద్రతా, సంక్షేమం కోసం తమ సంఘం ఎంతో కృషి చేస్తుందని, ఇందులో భాగంగానే వారిని ఏకం చేసి, హక్కుల సాధన కోసం పోరాటాల్ని మరింత ఉధృతం చేసేందుకు గాను తమ సంఘంలో మహిళా విభాగాన్ని పటిష్టం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కళ్యాణం రాజేశ్వరీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, మహిళా విభాగం కన్వీనర్ పొట్లపల్లి స్వరూప, సభ్యులు యశోదా, సాజీదా బేగం, తరుణి, ప్రతిభలతో పాటు పలువురు మహిళా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- పెబ్బేరు వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి చేస్తా
- ప్రభుత్వ స్థలం కబ్జా కాకుండా కాపాడే భాధ్యత నాదే
- త్వరలో రైతులందరికీ రైతుబంధు నిధులు
- ఆరు గ్యారెంటీల అమలులో వెనక్కి తగ్గేది లేదు
- వనపర్తికి వెళ్లే రోడ్డు పనులు త్వరలో పూర్తి
- వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వారధి న్యూస్, పెబ్బేరు:**
రైతులకు వ్యవసాయ మార్కెట్ అందుబాటులో ఉండే విధంగా రైతుల సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే పాల్గొన్నారు. వ్యవసాయ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ప్రమోదిని, వైస్ చైర్మన్‌గా విజయవర్ధన్ రెడ్డి, డైరెక్టర్లుగా ఆంజనేయులు, కవిత, రామన్ గౌడ్, సహీన్ బేగం, రామకోటి, కృష్ణయ్య, నరసింహ నాయుడు, శంకర్, వెంకటేష్ నాయక్, రాముడు, చంద్రకళ, బుచ్చయ్యలచే జిల్లా వ్యవసాయ మార్కెట్ అధికారి స్వరణ్ సింగ్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు తమపై నమ్మకంతో ఓట్లు వేసి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, నన్ను ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. గ్యారెంటీల అమలు విషయంలో వెనకంజ వేసే ప్రసక్తే లేదని అన్నారు. పంట పండించే రైతులకే రైతు భరోసా ఇవ్వడానికి మార్గదర్శకాలు సిద్ధమవుతున్నందున రైతు భరోసా ఆలస్యమవుతుందన్నారు. తప్పనిసరిగా రైతులందరికీ రైతు భరోసా వస్తుందని ఆయన అభయమిచ్చారు.

**వేణు గోపాలస్వామి ఆలయ భూమిని మున్సిపాలిటీకి అపగించే భాధ్యత తనదేనన్నారు.**
రాష్ట్రంలోనే కాక దేశంలోనే పెబ్బేరు సంత పేరు ప్రఖ్యాతులు గాంచిందన్నారు. సంత జరుగుతున్న స్థలం వేణుగోపాలస్వామి ఆలయానికి 30.19 ఎకరాల భూమి చెందినది అయితే కొందరు స్వార్ధపరులు ఆ స్థలాన్ని ఆక్రమించుకునే ఉద్దేశంతో వివాదంలోకి లాగారని.. అయితే ఎన్ని ఒడిదుడుకులు, కష్టాలు వచ్చినా ఆలయ భూమిని మున్సిపాలిటీకి అప్పజెప్పి, ఆదాయం తెచ్చే బాధ్యత కూడా తనదేనని అన్నారు.

**వనపర్తి వెళ్లే రోడ్డు పనులు తొందరలోనే పూర్తి**
పెబ్బేరులోని సుభాష్ చంద్రబోస్ నుండి వనపర్తి వెళ్లే పీజేపీ కెనాల్ వరకు రోడ్డుకు ఇరువైపుల ఉన్న కరెంట్ పోల్స్‌ను తన నిధుల నుండి మరికొన్ని మునిసిపాలిటీ నిధులను కలుపుకొని పోల్స్ సిట్టింగ్ పూర్తి చేసి మిగిలిపోయిన బిల్డింగ్‌ల యజమానులతో మాట్లాడి పనులు తొందరలోనే పూర్తయ్యే విధంగా చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. తనది చెయ్యి చాచే గుణం కాదని సేవ చేసే గుణమని.. అందుకే ప్రజలు ఆదరించారని అన్నారు. గతంలో పరిపాలించిన నాయకులు హైదరాబాదు నుంచి అలంపూర్ వరకు పెబ్బేరు నుండి అదిలాబాద్ వరకు ఆక్రమించే గుణంతోనే పనిచేసి దోచుకున్నారని ఆయన అన్నారు. నేను ప్రజలకు సేవ చేసేవాడిగానే ఉంటానని ప్రజలను మోసం చేసే అలవాటు లేదన్నారు. ఒకవేళ మోసం చేస్తే ప్రజలు భవిష్యత్తులో వాత పెడతారని ఆయన అన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలను చేపట్టిన పాలకవర్గం పెబ్బేర్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఇక్కడ మార్కెట్లో ధాన్యం కొనుగోలు చేయడానికి వ్యాపారస్తులు ముందుకు రావడం లేదని.. వారు వచ్చే విధంగా అందరు వ్యాపారులతో మాట్లాడి మార్కెట్ అభివృద్ధికి చేయాలని కొత్తగా బాధ్యతలు చేపట్టిన చైర్ పర్సన్, ప్రమోదిని వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి లు ఎమ్మెల్యే మేఘా రెడ్డిని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ శ్రీ రంగాపురం సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం, కౌన్సిలర్లు ఎల్లస్వామి, అశ్విని కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వెంకట్రాములు, రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, దయాకర్ రెడ్డి, షకీల్, రాజశేఖర్, బి. రాములు యాదవ్, యుగంధర్ రెడ్డి, వెంకటేష్ సాగర్, సత్యనారాయణ, నరసింహ పాల్గొన్నారు.

# సృజనాత్మకతకు అంతరిక్షమే హద్దు

- అతి తక్కువ బడ్జెట్‌తో భారత్ అంతరిక్ష విజయాలు
- కార్టూన్లు అంటే నాకు చాలా ఇష్టం
- కొత్త కార్టూనిస్టులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత సీనియర్లదే
- స్పేస్ టూన్ కార్టూన్ ఎగ్జిబిషన్‌లో ఇస్రో చైర్మన్ సోమనాథ్
- కార్టూనిస్టులకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ
- కార్టూన్లు అంటే అందరికీ ఇష్టమే
- మంత్రి జూపల్లి కృష్ణారావు




**వారధి న్యూస్, హైదరాబాద్:**
సృజనాత్మకతకు అంతరిక్షమే హద్దని, ఎంచుకున్న రంగంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్ అన్నారు. రవీంద్రభారతీలో తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సహకారంతో తెలుగు రీజియన్ మళయాళీ అసోసియేషన్, హైదరాబాద్ ఫోరమ్ ఫర్ పొలిటికల్ కార్టూనిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పేస్ టూన్ పేరిట కార్టూన్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. తెలంగాణ జానపద గిరిజన కళారూపాల సంప్రదాయంలో గుస్సాడీ, డప్పు కాళాకారుల విన్యాసాలతో సోమనాథ్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సోమనాథ్ మాట్లాడుతూ.. యువకుడిగా ఉన్నప్పుడు తాను కార్టూన్లు వేసేవాడనని, తనకు కార్టూనిస్ట్‌లు అన్నా కార్టూన్‌లో ఉండే చమత్కారం అన్నా ఎంతో ఇష్టమని అన్నారు. ప్రఖ్యాత కార్టూన్ సిరీస్ టిన్ టిన్‌లో వేసిన స్పేస్ షిప్ కార్టూన్ తనను ఎంతో ఆశ్చర్యపరిచేదని, ఇప్పుడు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)కు అధినేత కావడం ఆనందంగా ఉందని చెప్పారు. భారతదేశం అతి తక్కువ కాలంలో, అతి తక్కువ బడ్జెట్‌తో విజయాలు సాధిస్తుందని, దానికి కారణం మన సైంటిస్టులే అని.. విక్రం సారాబాయ్‌తో మొదలెపెట్టిన ప్రస్థానం ఇప్పుడు చంద్రయాన్ 3 వరకు ఎంతో ప్రగతి సాధించిందని తెలిపారు. కొత్తగా ఈ రంగాన్ని ఎంచుకునే వారికి సహకారం, ప్రోత్సాహం అందించి కొత్త కార్టూనిస్టులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత సీనియర్ కార్టూనిస్టులపై ఉందని వ్యాఖ్యానించారు. స్పేస్ థీమ్‌తో కార్టూన్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసిన భాషా, సాంస్కృతిక శాఖను ఈ సందర్భంగా అభినందించారు. అంతరిక్ష పరిశోధనకు సంబంధించి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సోమనాథ్ సమాధానిమిచ్చారు.

**కార్టూనిస్టులకు కేరాఫ్ అడ్రస్ తెలంగాణ: మంత్రి జూపల్లి**
అంతకుముందు మంత్రి జూపల్లి మాట్లాడుతూ... కార్టూన్ అంటే మూడక్షరాలే. కానీ.. ఆ కార్టూన్‌లో కనిపించే మూడు గీతల్లోనే ముప్పై అర్థాలు దాగి ఉంటాయన్నారు. కార్టూన్లుఆలోచింపజేస్తాయని అందుకే కార్టూన్లంటే అందరికీ ఇష్టమేనని, కార్టూన్ అసామాన్యులనే కాదు, సామాన్యులను కూడా ప్రభావితం చేయగల కళ అని అభిప్రాయపడ్డారు. ప్రముఖ కార్టూనిస్టులు కె. శంకర్ పిళ్ళై, ఆర్‌కె లక్ష్మణ్, ఇ.పి. ఉన్నీ లాంటి ఎందరో కార్టూనిస్టులు కార్టూన్ రంగాన్ని సుసంపన్నం చేసారని తెలిపారు. సమకాలీన రాజకీయాలపై ఆర్కే లక్ష్మణ్ కార్టూన్లు చాలా కటువుగా ఉండేవని చెప్పారు. ప్రస్తుతం అన్ని కళాకారులతో పాటు కార్టూనిస్టులకు కూడా కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ ఉందని, అందుకే తెలంగాణ ప్రభుత్వం కార్టూనిస్టులను కూడా సగౌరవంగా ప్రోత్సహిస్తూ వస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేష్, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, సీటీఆర్ఎంఏ, టీఈడీఎస్ & సీఎల్ఐసీ అధ్యక్షులు లిబి బెంజమిన్, కేరళ కార్టూన్ అకాడమీ చైర్మన్ సుధీర్ నాథ్, హైదరాబాద్ ఫోరమ్ ఫర్ పొలిటికల్ కార్టూనిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శంకర్, కార్యదర్శి మృత్యుంజయ్, కార్టూనిస్టులు సుభాని, నర్సిం, వెంకటేష్, రాకేష్, పాల్గొన్నారు.

# ముడా కేసులో సిద్ధరామయ్యకు షాక్


**వారధి న్యూస్, బెంగళూరు:**
కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సీఎం కుటుంబానికి మంగళూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీముడా స్థలం కేటాయింపు వ్యవహారంపై గవర్నర్ విచారణకు ఆదేశించడాన్ని హైకోర్టు సమర్థించింది. స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే అధికారం గవర్నర్‌కు ఉందని తెలిపింది. గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు కొట్టేసింది.

**సీఎంపై విచారణకు హైకోర్టు అనుమతి**
ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై విచారణ చేసేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతమ్మ పేరిట మైసూరు ప్రాంతంలో ఉన్న భూములను గతంలో అభివృద్ధి పనుల కోసం ముడా సేకరించింది. పరిహారంగా ఆమెకు మైసూరువిజయ నగరంలో ఖరీదైన స్థలాలు కేటాయించింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మౌఖిక ఆదేశాలతోనే ముడా అధికారులు ఆమెకు ఖరీదైన ప్రాంతంలో విలువైన స్థలాలు కట్టబెట్టారని ప్రతిపక్ష బీజేపీ, జేడీఎస్ ఆరోపించాయి. ఇవే ఆరోపణలతో ముగ్గురు సామాజిక కార్యకర్తలు ఎస్పీ ప్రదీప్‌కుమార్, టీజే అబ్రహం, స్నేహమయి కృష్ణ గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో ఎందుకు విచారణకు ఆదేశించకూడదో తెలపాలని తొలుత సీఎంకు షోకాజ్ నోటీసులు ఇచ్చిన గవర్నర్, తర్వాత సిద్ధరామయ్యపై విచారణకు అనుమతి మంజూరుచేశారు.

**రాజీనామా చేయాలంటున్న విపక్షాలు**
గవర్నర్ ఆదేశాలపై సిద్ధరామయ్య హైకోర్టులో పిటిషన్ వేయగా, విచారణ జరిపే వరకు ఆయనపై ఎలాంటి తక్షణ చర్యలు తీసుకోవద్దని ట్రయల్ కోర్టును హైకోర్టు ఆదేశించింది. విచారణ పూర్తిచేసిన



కర్ణాటక హైకోర్టు గవర్నర్ చర్యను సమర్థించింది. సీఎంపై విచారణకు అనుమతించింది. అయితే ఈ తీర్పు సిద్ధరామయ్య భవిష్యత్తుకు ఎంతో కీలకమని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఆయన ఇప్పుడు విచారణను ఎదుర్కోవాల్సి వస్తే తప్పకుండా రాజీనామా చేయాలన్న డిమాండ్ విపక్షాల నుంచే కాకుండా స్వపక్షం నుంచి వ్యక్తమవుతోందని అంటున్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తోన్న ఎంతోమంది ఈ తీర్పు నేపథ్యంలో రానున్న రోజుల్లో స్పందించే అవకాశాలు కూడా కన్పిస్తున్నాయని చెప్తున్నారు. మరోవైపు, ఆయన వెంటనే రాజీనామా చేయాలంటూ బీజేపీ డిమాండ్ చేసింది.



# మేడిగడ్డ కుంగడానికి కారణమెవరు..?

**వారధి, స్టేట్ బ్యూరో:**
కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి జస్టీస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్లు, మాజీ ఇంజినీర్లు విచారణకు హాజరయ్యారు. ఉన్నతాధికారులకు తెలియకుండా ఈఈ తిరుపతిరావు అనే అధికారి ఏజెన్సీలకు రూ. 1600కోట్ల బ్యాంకు గ్యారంటీలు ఇచ్చినట్లుగా ఇంజినీర్లు కమిషన్‌కు తెలిపారు. బ్యాంకు గ్యారంటీలు ఏజెన్సీలకు ఇచ్చే ముందు అండర్ టేకింగ్ ఏజెన్సీల నుంచి ఏమైనా తీసుకున్నారా అని ఇంజినీర్లను కమిషన్ ప్రశ్నించింది. ఈఎన్సీ కార్యాలయంలో జరిగిన సమావేశం మినిట్స్‌ను అనుసరించకుండానే విడుదల చేసినట్లుగా ఇంజినీర్లు పేర్కొన్నారు. ఆనకట్టల వద్ద డ్యామేజ్‌కు గల కారణాలను కమిషన్ ప్రశ్నించింది. అనుకున్న దానికంటే ఎక్కువ వరద రావడం వల్లే సీసీ బ్లాక్‌లు దెబ్బతిన్నట్లు ఇంజినీర్లు సమాధానం ఇచ్చారు. 2022లో అనుకున్న దానికంటే ఎక్కువ వరద రావడం వల్లే సీసీ బ్లాక్‌లు దెబ్బతిన్నాయని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ఏజెన్సీలకు లేఖలు రాసినట్లు కూడా కమిషన్‌ను ఇంజినీర్లు వివరించారు.

**డిజైన్లు ఎవరు తయారు చేశారు?**
డిజైన్లు, డ్రాయింగ్‌లు ఎవరు తయారు చేశారని ఇంజినీర్లను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించగా వ్యాప్కోస్ అనే సంస్థ తయారు చేసినట్లు ఇంజనీర్లు తెలిపారు. సీడీఓ సీఈ అనుమతితో అమలు చేసినట్లుగా స్పష్టం చేశారు. నిర్మాణానికి ముందు సైట్ల వద్ద ఏమైనా పరీక్షలు నిర్వహించారా అని కూడా కమిషన్ ప్రశ్నించగా ఎన్ఐటీ(నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) వరంగల్ ఆధ్వర్యంలో పలు పరీక్షలు నిర్వహించినట్లు ఇంజినీర్లు కమిషన్‌కు వివరించారు.కాళేశ్వరం ప్రజెక్ట్ గతేడాది ఎన్నికల సమయంలో భూమి లోపలికి కుంగి పోయింది. దీనిపై విచారణ కోసం తెలంగాణ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ వేసి విచారణ జరుపుతోంది. అలాగే యాదాద్రి విద్యుత్తు ప్లాంటు నిర్మాణంలో జరిగిన అవినీతి, అక్రమాలపై కూడా మొదట్లో ఎల్. నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో కమిషన్ ఏర్పాటు చేసింది. ప్రస్తుతం విద్యుత్ కోనుగోళ్లకు సంబంధించిన అంశాలపై ప్రస్తుత చైర్మన్ జస్టిస్ జస్టిస్ మదన్ లోకూర్ విచారణ జరుపుతున్నారు.

**కొద్ది రోజుల క్రితం కమిషన్ సీరియస్**
గతంలో కాళేశ్వరం గేట్లు మూసివేసే పరిస్థితి కూడా లేదని అధికారులు పేర్కొన్నారు. మూడు ఆనకట్టలకు సంబంధించిన నాణ్యత, నియంత్రణ గురించి క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లను కమిషన్ ప్రశ్నించింది. కమిషన్ ముందు వారు భిన్న సమాధానాలు చెప్పారు. బ్యారేజీల సైట్ విజిట్లు రెండు, మూడు నెలలకోమారు అని కొందరు అసలు సైట్ విజిట్ చేయలేదని మరికొందరు సమాధానం ఇచ్చారు.



## సూర్యాపేటలో భర్తను హత్య చేసిన భార్య అరెస్ట్

**వారధి న్యూస్, సూర్యాపేట:** అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని తన భర్తను గొడ్డలితో హత్య చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సూర్యాపేట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి మంగళవారం ఈ వివరాలను విలేకరులతో పంచుకున్నారు.సూర్యాపేట మండలం హనుమానాయక్ తండాకు చెందిన ధరావత్ కౌసల్య అనే మహిళ తన భర్త సైదా అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని, ఆ కారణంగా 2024 ఆగస్టు 17 రాత్రి 11:30 గంటల సమయంలో సైదాను గొడ్డలితో నరికి హత్య చేసినట్లు తెలిపారు. ఈ ఘటన తర్వాత, కౌసల్య తన భర్తను మద్యం మత్తులో తలకు గాయం కావడంతో చనిపోయాడని స్థానికులను నమ్మించింది.హత్య జరిగిన సమయంలో చిన్న కుమారుడు వినోద్ ఈ ఘటనను చూశాడు. అయితే, కౌసల్య వినోద్‌ను నచ్చచెప్పి, ఈ విషయం బయటపెడితే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, తర్వాత బ్రతకడం కష్టం అవుతుందని హెచ్చరించింది.అయితే, సెప్టెంబర్ 22న కౌసల్య, వినోద్ మధ్య గొడవ జరిగింది. వినోద్ ఈ విషయాన్ని తన అన్న సాయికుమార్‌కు చెప్పగా, సాయికుమార్ సెప్టెంబర్ 23న సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో తన తల్లిపై పిర్యాదు చేశాడు.సూర్యాపేట రూరల్ ఎస్ఐ బాలు నాయక్ కేసు నమోదు చేసి, జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ సూచనల మేరకు డిఎస్పీ రవి ఆధ్వర్యంలో సీఐ సురేందర్ రెడ్డి ఈ కేసును పరిశోధించి, మంగళవారం నేరస్థురాలు కౌసల్యను అరెస్ట్ చేసి, హత్యకు ఉపయోగించిన గొడ్డలిని సీజ్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.




## మెట్టుగూడ డివిజన్‌లో పారిశుధ్య వాహనాల పంపిణీ

- **మెట్టుగూడ డివిజన్ కార్పొరేటర్ రసూరి సునిత రమేష్**

**వారధి న్యూస్, మెట్టుగూడ:** మెట్టుగూడ డివిజన్ వార్డ్ ఆఫీసులో పారిశుధ్య సిబ్బందికి వాహనాలను మెట్టుగూడ డివిజన్ కార్పొరేటర్ రసూరి సునిత రమేష్ పంపిణీ చేశారు. ఈ వాహనాలు చురుకైన పారిశుధ్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషించనున్నాయని ఆమె అన్నారు. వీటి సహాయంతో పరిసరాల పరిశుభ్రత పనులు మరింత వేగంగా, సమర్థవంతంగా నిర్వహించబడతాయని ఆమె తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిశుభ్రతను మెరుగుపరచడానికి ఈ వాహనాలు ముఖ్యమైన భాగస్వామ్యాన్ని అందిస్తాయని పేర్కొన్నారు.ఇది పరిశుభ్రతా కార్యక్రమాలను మెరుగుపరచడం లక్ష్యంగా చేపట్టిన చర్య అని, సమాజం ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పొందడంలో ఈ చర్యలు కీలకమని రసూరి సునిత రమేష్ వెల్లడించారు.




## రైతులకు మార్గదర్శకం అందించాలి

- **జిల్లా వ్యవసాయ అధికారి రాధిక**

**వారధి న్యూస్, కొండపాక:** వ్యవసాయ రంగంలో జరుగుతున్న మార్పులను ఎప్పటికప్పుడు రైతులకు చేరవేసి, వారిని జాగృతం చేయాల్సిన బాధ్యత వ్యవసాయ విస్తరణ అధికారులపై ఉందని జిల్లా వ్యవసాయ అధికారి రాధిక అన్నారు. కుకునూరు పల్లి రైతు వేదికలో మంగళవారం రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాధిక, వ్యవసాయ విస్తరణ అధికారులకు వివిధ అంశాలపై సూచనలు చేస్తూ, నేల, నీటి సంరక్షణ, బిందు తుంపర పద్ధతులు, డ్రిప్ ద్వారా ఎరువుల వినియోగం వంటి పద్ధతులను రైతులకు తెలియజేయాలని వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, వ్యవసాయ విస్తరణ అధికారులు కలిసి రైతులకు మార్గదర్శకం అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.




## టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ సేవలపై అవగాహన ర్యాలీ

**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి పట్టణంలో మంగళవారం టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్గో విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ చౌక్, పాలిటెక్నిక్ రోడ్, మార్కెట్ యార్డ్, ఓల్డ్ బస్టాండ్ వంటి ప్రధాన ప్రాంతాల్లో ఈ ర్యాలీ జరిగింది.కార్గో సేవల వినియోగంతో ప్రజలు పొందగల లాభాలపై వివరించడంతో పాటు, అందుబాటులో ఉన్న లాజిస్టిక్స్ సదుపాయాలను చక్కగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ రీజియన్ లాజిస్టిక్స్ ఏటీఎం ఇస్సాక్ గారు, సేల్స్ టీమ్ మరియు ఆపరేషన్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్కన్నపేటలో 80 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్

- **రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**






**వారధి న్యూస్, సిద్దిపేట:** హుస్నాబాద్ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా అక్కన్నపేట మండల కేంద్రంలో 80 ఎకరాల స్థలంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మంగళవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ఈ పార్క్ ద్వారా హుస్నాబాద్ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా ఆ ప్రాంతంలో అధిక నీటి వసతులు కల్పించి, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. సిద్దిపేట నుంచి హుస్నాబాద్ వరకు రోడ్డు మార్గాల అభివృద్ధి జరుగుతోందని, పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి మాట్లాడుతూ, పారిశ్రామికవేత్తలకు పూర్తి సహకారం అందిస్తామని, MSME స్కీం సహా ప్రభుత్వ ప్రోత్సాహకాలను ఉపయోగించుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో టీ జి ఐ ఐ సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పవన్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## పరిశుభ్రతపై కౌన్సిలర్ కంచె రవి అవగాహన కార్యక్రమం

**వారధి న్యూస్, వనపర్తి టౌన్ :** డ్రైడే నిర్వహించిన కార్యక్రమంలో కౌన్సిలర్ కంచె రవి 6వ వార్డులోని పీర్లగుట్ట తిరుమలకాలని, మెట్టుపల్లి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో విరివిగా వర్షాలు కురుస్తున్న కారణంగా దోమలు వ్యాప్తి చెందడంతో డెంగ్యూ, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముంది అని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గౌనికాడి.యాదయ్య, వార్డ్ ఆఫీసర్ శ్రీనివాసులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## బీసీ కులగణన చేసిన తర్వాతే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలి

- **రాష్ట్ర మంత్రులు కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితం, తప్ప ఆచరణలో ముందుకు పోవడం లేదు.**
- **బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల**
- **నియోజకవర్గ ఇన్చార్జి: బండారి ఎస్ రాజు**

**వారధి న్యూస్, జోగులంబా గద్వాల్:** జోగులాంబలో బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బండారి ఎస్ రాజు మంగళవారం మాట్లాడుతూ, బీసీ కులగణన పై రాష్ట్ర మంత్రులు రోజూ పేపర్ ప్రకటనలకే పరిమితమవుతూ ఆచరణలో ముందుకు పోవడం లేదని అన్నారు.స్థానిక ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేసి, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 42% పెంచుతామని కామారెడ్డి లో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిందన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల బీసీ రిజర్వేషన్లను 29% నుంచి 50% పెంచుతామని కాంగ్రెస్ నాయకులు వాగ్దానం చేశారని, బీసీ రిజర్వేషన్లను జనాభా ప్రతిపాదికన పెంచే ప్రక్రియ చేపట్టాలని, దానికి అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. బీసీలు పార్టీలు మరియు కులాలకు అతీతంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన సూచించారు. ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని ఆలోచన విరమించుకోవాలని, బీసీ కులగణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ మల్దకల్ మండల అధ్యక్షులు ఉలిగడ్డల గోవింద్, నరేష్, రాజు పాల్గొన్నారు.



## ఆరేళ్ల చిన్నారిపై.. పీఈటీ టీచర్ లైంగిక దాడి..

**తరువాయిభాగం**

ప్రవర్తించాడని.. చిన్నారి తల్లిదండ్రులకు ఫిర్యాదు చేసింది. దీంతో తల్లిదండ్రులతో పాటు స్థానికులు, విద్యార్థి సంఘాలు స్కూల్‌కు చేరుకుని యాజమాన్యాన్ని నిలదీశారు. ఈ క్రమంలో పాఠశాల యాజమాన్యం, స్థానికుల మధ్య వాదన జరిగింది. అనంతరం ఒక్కసారిగా స్కూల్‌లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పోలీసులు విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఆందోళనకారుల మధ్య ఘర్షణ ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఆందోళనకారులు స్కూలు యాజమాన్యం, పోలీసులపై రాళ్లు రువ్వారు. ఈ దాడిలో పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తలకు గాయాలయ్యాయి. వెంటనే అతనని ఆసుపత్రికి తరలించారు. మరోవైపు తోపులాటలో హెడ్ కానిస్టేబుల్ కాలు విరిగింది. అలాగే ఎస్ఐకు కూడా గాయాలయ్యాయి. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు లాఠీచార్జ్ చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. ఈ క్రమంలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి నాయకులకు గాయాలయ్యాయి. పాఠశాలలో సోమవారం జరిగిన ఈ ఘటనతో పీఈటీపై పోక్సో కేసు నమోదు చేశారు పట్టణ పోలీసులు.

అసలేం జరిగిందంటే..

చిన్నారిపై సోమవారం నాడు పీఈటీ టీచర్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని చిన్నారి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు మంగళవారం మధ్యాహ్నం స్కూలు వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. ఈ విషయం పట్టణంలో దావానంలా వ్యాపించి ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ గద్దం ఇందుప్రియ, కౌన్సిలర్లు, విద్యార్థి సంఘాలు పాఠశాలకు చేరుకుని విద్యార్థుల తల్లిదండ్రులకు మద్దతుగా నిలిచారు. ఆందోళనలో పాల్గొని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొందరు తరగతి గదుల్లో ఉన్న పిల్లలను బయటకు పంపడానికి ప్రయత్నించగా విద్యార్థులు భయంతో వణికిపోయారు. పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి సముదాయించినా వినకపోవడంతో కాసేపటికి డీఎస్పీ నాగేశ్వర్ రావు అక్కడికి చేరుకుని నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. అనంతరం ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. దీంతో స్థానికులు రాళ్లు రువ్వడంతో పలువురికి గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో పోలీసులు లాఠీచార్జ్ చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ప్రస్తుతం పట్టణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## సీఎం రేవంత్ విచారణకు రావాలి

**తరువాయిభాగం**

సెబాస్టియన్ గైర్హాజరయ్యారు.

నిందితులు ఎందుకు హాజరు కావడం లేదని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఈ దశలో ఇవాళ్టి విచారణకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ నిందితులు వేసిన పిటిషన్లను అనుమతించిన కోర్టు, అభియోగాల నమోదుపై విచారణ కోసం వచ్చే నెల 16 హాజరు కావాలని రేవంత్ రెడ్డితో పాటు నిందితులందరినీ ఆదేశించింది.

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసును తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్ భోపాల్ కోర్టుకు బదిలీ చేయాలంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వేసిన పిటీషన్‌ను ఇటీవలే సుప్రీంకోర్టు కొట్టివేసింది. కేసును భోపాల్‌కు ట్రాన్స్‌ఫర్ చేయాల్సిన అవసరం లేదని, ఊహాజనితమైన అంశాలతో స్పష్టమైన ఆధారాలు లేకుండా పిటిషన్ వేశారని న్యాయస్థానం పేర్కొంది. ప్రస్తుత దశలో జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. ఈ కేసు విచారణ కొనసాగిస్తున్న నాంపల్లి న్యాయస్థానం మాత్రం తదుపరి విచారణకు హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదేశించడం సంచలనంగా మారింది. 2015లో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్ సన్‌ను టీడీపీకి మద్ధతుగా వ్యవహరించమని డబ్బు ఆశ చూపిన ఆరోపణలపై అప్పటి టీడీపీ శాసనసభ్యుడు రేవంత్ రెడ్డిపై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.



## కేటీఆర్‌ను తప్పుదోవ పట్టించారు

- **అమృత్ టెండర్లలో అవినీతి అబద్ధం**
- **సృజన్ రెడ్డి నా చిన్న అల్లుడు**
- **సృజన్ రెడ్డికి రేవంత్‌కు సంబంధం లేదు**
- **ఆయన రేవంత్‌కు సొంత బావమరిది కాదు**
- **సృజన్‌కు రాజకీయాలతో సంబంధం లేదు**
- **త్వరలో కేటీఆర్‌ను కలిసి అన్నీ వివరిస్తా**
- **బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఉపేందర్**



వారధి, స్టేట్ బ్యూరో:


కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం టెండర్ల విషయంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను ఎవరో తప్పుదోవ పట్టించారని, ఆ పార్టీకి చెందిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ విషయంలో కేటీఆర్‌కు అన్ని విషయాలు వివరిస్తానని, వాస్తవాలు చెబుతానని తెలిపారు. హైదరాబాద్‌లో తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజకీయాలకు, వ్యాపారానికి సంబంధం లేదన్న ఆయన, పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో లబ్ధి పొందిన వారే ఇప్పుడు కూడా ముందు వరుసలో ఉన్నారని తీవ్రంగా ఆరోపించారు. తన అల్లుడు సృజన్ రెడ్డి రేవంత్ రెడ్డికి సొంత బావమరిది కాదని, రేవంత్ రెడ్డి చిన్న మామ కుమారుడు సృజన్ రెడ్డి అని ఆయన తెలిపారు. సృజన్ రెడ్డికి రాజకీయాలతో సంబంధం లేదని అన్నారు. వ్యాపారంలో జాయింట్ వెంచర్లు సహజమని, అమృత్ టెండర్లలోనూ అదే జరిగిందని పేర్కొన్నారు. అమృత్ టెండర్ల వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డికి సంబంధం లేదని అన్నారు. కేటీఆర్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించానని, ఆయనను కలిసి అన్ని విషయాలు వివరిస్తానని, వాస్తవాలు చెబుతానని ఉపేందర్ రెడ్డి చెప్పారు. అర్హత లేదు కాబట్టే జాయింట్ వెంచర్‌కు వెళ్లారని, రాజకీయం చేయడం తగదని సూచించారు.

**బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతా**

టెండర్లకు, ముఖ్యమంత్రికి ఏం సంబంధమని ప్రశ్నించారు. సీవీసీకి ఫిర్యాదు చేసుకోవచ్చని తెలిపారు. రాజకీయాల్లో ఎన్నో మాట్లాడుతుంటారన్న ఆయన, మంత్రి పొంగులేటిపై కూడా ఎన్నో వచ్చాయని, అయినా తాను ఏమీ మాట్లాడలేదని తెలిపారు. వ్యాపారాలు ఎవరైనా చేసుకోవచ్చు, రాజకీయాలతో సంబంధం లేదని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో లబ్ధి పొందిన వారే ఇప్పుడు కూడా ముందు వరుసలో ఉన్నారని, వ్యాపారానికి తాను రాజకీయాలను ఎప్పుడూ వాడుకోలేదని చెప్పారు. తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని ఉపేందర్ రెడ్డి తెలిపారు. జాయింట్ వెంచర్‌లో తక్కువ కోట్ చేసిన వారికి వచ్చిందని సృజన్ రెడ్డి తండ్రి మనోహర్ రెడ్డి తెలిపారు. పదేళ్లు పురపాలక శాఖ మంత్రిగా ఉండి ఇందులో తప్పు జరిగిందని చెప్పడం సరికాదన్న ఆయన, టెండర్ ద్వారా తీసుకున్నదానికి ఏదో ఆపాదించడం సబబు కాదని అన్నారు. అవసరమైతే సృజన్ రెడ్డి కూడా అన్ని వివరాలు చెబుతారని మనోహర్ రెడ్డి అన్నారు.

## యూట్యూబర్ హర్షసాయిపై రేప్ కేసు

- **న్యూడ్ ఫొటోలతో బ్లాక్ మెయిల్ చేశాడని యువతి కంప్లైంట్**
- **హర్షసాయి తండ్రిపైనా ఫిర్యాదు**



**వారధి, స్టేట్ బ్యూరో:**

యూట్యూబర్ హర్షసాయిపై ఓ యువతి నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పెళ్లి పేరుతో తనని మోసం చేసి రూ.2 కోట్లు తీసుకున్నాడని ఆరోపిస్తూ పోలీసులను ఆశ్రయించింది. అడ్వొకేట్‌తో సహా నార్సింగి పోలీస్ స్టేషన్ కు వెళ్లిన యువతి...హర్షసాయితో పాటు అతడి తండ్రిపైనా ఫిర్యాదు చేసింది. యువతి ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసులో మరో కోణం వెలుగులోకి వచ్చింది. యూట్యూబర్ హర్షసాయిపై పోలీసులు రేప్ కేసు నమోదు చేశారు. న్యూడ్ ఫొటోలు, వీడియోలతో బ్లాక్ మెయిల్ చేశాడని యువతి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు రాజేంద్రనగర్ డీసీపీ తెలిపారు.బాధిత యువతి హర్షసాయితో కలిసి ఓ సినిమా కూడా నిర్మించినట్లు తెలుస్తోంది. యువతికి సొంత ప్రొడక్షన్ కూడా ఉంది. శ్రీ పిక్చర్స్ బ్యానర్‌లో హర్షసాయి హీరోగా మెగా అనే మూవీని బాధితురాలు నిర్మించినట్లు సమాచారం. బాధిత యువతి బిగ్ బాస్ ఓటీటీ కంటెస్టెంట్‌గా అని తెలుస్తోంది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. యువతి స్టేట్ మెంట్ రికార్డ్ చేసుకున్నారు. యూట్యూబర్ హర్షసాయిపై కేసు నమోదు చేసినట్లు నార్సింగి పోలీసులు ప్రకటించారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



## జిల్లా కేంద్రంలో ఘనంగా ఎన్ఎస్ఎస్ డే వేడుకలు

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వివిధ నాటక ప్రదర్శనలతో బస్టాండ్లో ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ కళ్ళ ముందు ఏదైనా సంఘటన జరిగినప్పుడు ప్రతి ఒక్కరం మానవతా దృక్పథంతో స్పందించి సహాయం చేయాలని తెలిపారు. మరోవైపు ఈ కార్యక్రమంలో ప్రధాన రహదారి గుండా బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యొక్క గొప్పతనం అవసరం గురించి విద్యార్థులు నినాదాలతో అవగాహన కల్పించారు. అనంతరం కళాశాలలో విద్యార్థులు ఎన్ఎస్ఎస్ పేరుతో ప్రదర్శన కల్పించి ముగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎమ్మెల్యే

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** పట్టణంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో చాలా చోట్ల నీరు రావడంతో పాటు గా కొత్త చెరువు అలుగు పారడంతో దానిపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వెంటనే మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మరియు ఇతర అధికారులతో మాట్లాడి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా , నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సహాయం చేయాలని , అవసరమైన చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం నుంచే మహబూబ్ నగర్ కొత్త చెరువు దగ్గర మున్సిపల్ చైర్మన్, కమీషనర్, అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అలుగు పారుతున్న నీటిని జెసిబి తో లోతట్టు ప్రాంతాలకు తరలించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ జాగ్రత్తగా ఉండాలి అని సందేశాలు పంపించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మడుగు నాగరాజు, మడుగు శంకర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



## ధరణి పోర్టల్లో పెండింగ్ దరఖాస్తులను ఈనెల 30లోగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**వారిధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** ధరణి పోర్టల్లో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను రానున్న సోమవారం లోగా పరిష్కరించాలని ఈ విషయంలో తాహసిల్దార్లు,ఆర్డీవోలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తాసిల్దార్లకు ఆదేశించారు. మంగళవారం సాయంత్రంనాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు కే సీతారామారావు, దేవసహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆర్డీవోలు తహసిల్దార్లు, తో ధరణిపై సమీక్షా సమావేశం నిర్వహించారు కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్లో భూములకు సంబంధించిన దరఖాస్తులు, పెండింగ్ మ్యూటేషన్లు, ఆధార్ సీడ్లింగ్, సక్సేషన్, ప్రొహిబిటరీ ప్రాపర్టీ తదితర అన్ని రకాల దరఖాస్తులను త్వరతిగతిన పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆర్డీవోలు ఎమ్మార్వోలను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా సీఎం ప్రజావాణి, ప్రజావాణి కోర్టు కేసులు అంశాలపై వచ్చే దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే స్పెషల్ ట్రిబ్యునల్ కు సంబంధించిన అంశాలు, కోర్టు కేసుల విషయంలో ప్రొసీజర్ (పద్ధతి) ప్రకారం వీటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ధరణిలో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ధరణి పోర్టల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన చెయ్యాలని కలెక్టర్ వివరించారు. అదేవిధంగా రెవిన్యూకు సంబంధించిన అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రతిరోజు రెవెన్యూ ధరణి సమస్యలపై ఉదయం 10:30 గంటలకు సమగ్ర సమాచారాన్ని వెల్లడించాలని ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా పరిశీలన జరపాలని ఆర్డీఓలకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు సురేష్, శీను, మాధవి, నాగరాజు, కలెక్టరేట్ సూపరిండెంట్లు చంద్రశేఖర్, యూసుఫ్ అలీ, మునూరుద్దీన్ తాహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి ప్రవీణ్ కుటుంబానికి సానుభూతి తెలిపిన జర్నలిస్టులు

**వారధి న్యూస్, షాద్ నగర్:** జర్నలిస్ట్ బొబ్బిలి ప్రవీణ్ ను షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టులు పలువురు పరామర్శించారు.పట్టణంలోని ఎల్ఎన్ కాలనీ లో నివాసం ఉంటున్న పాత్రికేయులు బొబ్బిలి ప్రవీణ్ మాతృమూర్తి ఉమాదేవి అకాల మరణం చెందడంతో పట్టణానికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టు ప్రవీణ్ ను ఆయన స్వగృహంలో పరామర్శించారు. టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి ఖాజాపాష (కేపి), శ్రీశైలం, లక్కాకుల కిరణ్, రాజశేఖర్ గౌడ్, ప్రవీణ్ యాదవ్, పాత్రికేయ బృందం కస్తూరి రంగనాథ్, బాల రాజేష్, అశోక చక్రవర్తి, రమేష్,



బాలు, రాజు, డెస్క్ సబ్ ఎడిటర్ తదితర జర్నలిస్టులు ప్రవీణ్ మాతృమూర్తి ఉమాదేవికి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రవీణ్ మాతృమూర్తి ఉమాదేవి ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు ప్రార్థించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుటుంబ సభ్యులకు స్థానిక జర్నలిస్టులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# చెంచుల అభ్యున్నతికి కృషి జరగాలి

- చెంచులకు ఆధార్‌లు, రేషన్ కార్డులు, కుల, జనన, ధ్రువీకరణ, పత్రాలు జారీ చెయ్యాలి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** జిల్లాలో పీవీటీజీ (పర్టికులర్లీ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్)గా గుర్తింపబడిన చెంచులకు ప్రధానమంత్రి జన్‌మన్ కార్యక్రమం ద్వారా వసతులు కల్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పీఎం జన్మన్ జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకంపై ఇంచార్జి పిఓఐటీడీఏ రోహిత్ గోపిడి తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో అంశాల వారీగా సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఇప్పటివరకు చెంచుపెంటల్లో జరిగిన పనులను జరగాల్సిన పనులపై అంశాల శాఖల వారీగా అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని 8 మండలాల్లోని 88 ఆదివాసి చెంచు పెంటల ప్రాంతాల్లో జీవిస్తున్న 8772 మంది చెంచులకు ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా 11 రకాల మౌలిక వసతులు అందేలా చూడలన్నారు. చెంచు ప్రజలందరికీ ఆధార్ కార్డులను రానున్న వారం రోజుల్లో అందించాలని ఆదేశించారు. చెంచుల నివాస ప్రాంతాల్లో ఇప్పటికే మంజూరైన 890 ఇళ్లు, రోడ్లు వసతి, నివాసాలకు, తాగు నీటి సరఫరా, మొబైల్ మెడికల్ యూనిట్లు, అంగన్‌వాడీ సెంటర్లు, అన్ని పెంటల్లో విద్యుత్ కనెక్షన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. పథకాలు అందించడంలో ఇబ్బందులు లేకుండా గుర్తింపు కార్డులు అందించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. వారంలోగా అందరికీ జనన ధ్రువీకరణ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు ఆయుష్మాన్ భారత్ కార్డులు, కిసాన్ క్రెడిట్ కార్డు, అందించాలన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ అధికారులు ఆయుష్మాన్ భారత్ కార్డులను సర్వే ఫారమ్‌ల ఆధారంగా చెంచు సభ్యుల జాబితాను తయారు చేసి అందరికీ జారీ అయ్యేలా చూడాలని వైద్య ఆరోగ్యశాఖను కలెక్టర్ ఆదేశించారు. చెంచులకు ఎవరికైతే బ్యాంకు ఖాతాలు లేవో వారందరికీ జన్ దన్ బ్యాంక్ అకౌంట్లును ప్రతి ఒక్కరికి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎల్డీఎంను ఆదేశించారు. పట్టా కలిగి ఉన్న కుటుంబ భూ యజమాని మరణిస్తే వారి కుటుంబ వారసులకు భూ బదలాయింపులను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని కలెక్టర్ రెవిన్యూ శాఖను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి వి రమేష్, పిడి డిఆర్డీఏ చిన్న ఓబులేష్, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్రావు, అచ్చంపేట కొల్లాపూర్ ఆర్డీవోలు మాధవి, నాగరాజు వివిధ శాఖల జిల్లా అధికారులు 8 మండలాల ఎంపీడీవోలు తహసీల్దారులు పాల్గొన్నారు.




## విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను అవగాహన పరుచుకొని ఉజ్వల భవిష్యత్తును సాధించాలి

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పుట్ట మౌనికవిద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి విషయాన్ని అవగాహన చేసుకుని మంచి ఉజ్వల భవిష్యత్తును సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పుట్ట మౌనిక సూచించారు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఐతోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు పాఠశాల పిల్లలు మొబైల్స్ వాడే సందర్భంలో మంచి విషయాలను గ్రహించి చెడు వాటికి జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు ఫోన్ వాడే సందర్భంలో మెసేజ్ వస్తే వాటిపై క్లిక్ చేయవద్దని క్లిక్ చేస్తే అమౌంట్ పోవడానికి ఆస్కారం ఉందని అన్నారు. ఈనెల 28న మేఘ లోక్ అదాలకు నిర్వహిస్తున్నామని వివిధ కేసుల్లో ఉన్నవారు ఎవరైనా రాజీ పడే వారు ఉంటే వాటిని లోక్ అదాలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ఎవరైనా క్రిమినల్ కేసులో ఉన్నట్లయితే వారికి ఆర్థిక స్తోమత లేకపోతే వారికి ఉచిత న్యాయ సేవ సాధికారత సహాయం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మధుసూదన్ రావు, బాబు శ్యాం ప్రసాద్ రావు, రామచందర్, సిఐ కనకయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.




## దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** లే అవుట్ల రెగ్యులరైజేషన్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఎంపిఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న లేఅవుట్ల రెగ్యులరైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చినవి, సరిగా లేని దరఖాస్తులను ఎన్ని రిజెక్ట్ చేసినారు, దరఖాస్తుతో పాటు అప్ లోడ్ చేసిన ,అన్ని ధ్రువపత్రాలు సరైనవిగా ఉన్నట్లయితే లే అవుట్లు రెగ్యులరైజేషన్ చేయాలని, ఒకవేళ ఏవైనా ధ్రువపత్రాలు లేనట్లయితే సంబంధిత దరఖాస్తు దారులు కావలసిన ధ్రువపత్రాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసినట్లయితే రెగ్యులేషన్ కు అనువుగా ఉంటుందని వారికి తెలపాలని, అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు గ్రామ మండల స్థాయిలలో నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా రోజువారి కార్యక్రమాల వారీగా శ్రమదానం, మానవహారం వంటి వివిధ కార్యక్రమాలను పోర్టల్ లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని, గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను మరియు డంపింగ్ యార్డ్, సెగ్రిగేషన్ షెడ్ల వద్ద చెత్తను వేరు చేయడం, చెత్త వేరు చేసే విధానాన్ని గ్రామస్తులకు తెలిసేలా గ్రామస్థాయిలో ఒక వర్క్ షాప్ ను ఏర్పాటు చేయాలని, స్వయం సహాయక బృందాలకు రుణాలు మంజూరయ్యాలా చూడాలని, శ్రీనిధి రుణాల చెక్కుల పంపిణీ త్వరగా తిను జరిగేలా కృషి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి పార్థసారథి, డి ఆర్ డి ఓ నరసింహులు, ఎంపీడీవోలు , ఎంపిఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నాగర్ కర్నూల్ జిల్లాలో మంత్రుల బృందం పర్యటన

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** సెప్టెంబర్ 25న బుధవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, రాష్ట్ర ఆరోగ్యశాఖ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రివర్యులు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లతో కూడిన మంత్రుల బృందం నాగర్ కర్నూలు జిల్లాలోని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొల్లాపూర్ మండలం ఏల్లూరు రిజర్వాయర్, బిజినపల్లి మండలం వట్టెం వద్ద నిర్మిస్తున్న వెంకటాద్రి రిజర్వాయర్లను సందర్శించి అక్కడ కొనసాగుతున్న పనులను పరిశీలించి, అనంతరం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజా ప్రతినిధులు,



ఆయా జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.



## విభేదాలతో కల్లు విక్రయాలు బంద్

- ఆవేదన వ్యక్తం చేస్తున్న గీత కార్మిక కుటుంబాలు
- కల్లు అమ్మే హక్కు మాదే అంటున్న లైసెన్స్ దారులు

**వారధి న్యూస్, పెబ్బేర్:** పెబ్బేరు మున్సిపాలిటీలోని కిష్టారెడ్డిపేట, చెలిమిల్ల గౌడ కులస్తులకు ఊరి మొత్తంలో కలిపి ఏడు గౌడ వృత్తి లైసెన్స్ లు ఉన్నాయి. గ్రామంలో 114 షేర్స్ లు. కల్లు గీత కార్మికుల విభేదాలు రావడం తో ఊరిలో ఉన్న 114 షేర్స్ దారులలో 80 మంది షేర్ దారులు ఒక గ్రూపుగా,మిగతా 34 మంది షేర్ దారులు ఒక గ్రూపుగా విడిపోయి ఉన్నది. ఈ విధంగా విడిపోవడంతో రెండు గ్రూపు ల మధ్య విభేదాలు రావడం తో గత రెండు సంవత్సరాలుగా కిష్టారెడ్డి పేట, చెనిమిల్ల లో కల్లు అమ్మకాలు నిలిపిపోయాయి. ఇట్టి సమస్యపై కొత్తకోట సీఐ, వనపర్తి ఈఎస్ కు పలుమార్లు సమస్యను విన్నవించినప్పటికీ వారు పరిష్కారం చూపలేదని ఓ వర్గం వారు తెలిపారు. రెండు సంవత్సరాలు కల్లు క్రయవిక్రయాలు బందు కావడం తో వృత్తిపై ఆధారపడి 120 కుటుంబాలు బ్రతుకుతున్న వారు ఆర్థికంగా చాల ఇబ్బందుల ఎదురు అవుతున్నాయని అంటున్నారు. ఏడు లైసెన్స్ దారులలో ఆరు మంది లైసెన్సు దారులు 80 మంది షేర్స్ దారులకు సంబంధం లేనట్లుగా మంగళవారం రోజు ఏకపక్షంగా కల్లు అమ్మకానికి దుకాణం వేశారు. 80 మంది షేర్స్ దారులు కళ్ళు డిపో దగ్గరికి వెళ్లి కల్లు అమ్మకాలను ప్రశ్నించడం జరిగింది. ఆరు మంది లైసెన్స్ దారులు సంబంధిత అధికారుల సహకారంతో గ్రామానికి చెందిన 80 మంది షేర్స్ దారులకు అన్యాయం చేస్తున్నారనీ తెలిపారు. 80 షేర్స్ లో చాల మంది వృద్ధులు, వితంతువులు మరియు కొడుకులు పట్టించుకోని తల్లిదండ్రులు ఉన్నారనీ వారి గడిపే జీవనం ఆర్థిక ఇబ్బందులతో జీవిస్తునామని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి షర్స్ దారులందరు సమిష్టిగా లేదా ఒక సొసైటీని చేసి మా గ్రామ గౌడ కులస్తుల సమస్యను తీర్చి 80 మందికి న్యాయం చేయగలరని కోరారు.




## నూతనంగా ఎన్నికైన చైర్మెన్ వైస్ చైర్మన్ లకు సన్మానం

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ ఛైర్మన్లకు వి కేర్ ఫౌండేషన్ తరఫున ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వి కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎం ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు పులిజాల రవికిరణ్ జెంట్స్ సెక్రటరీ ఎండి రియాజ్ ఉద్దీన్ పసుల రాజు రాఘవేందర్ యాదవ్ సుంకన్న వడ్ల రఘు పసుల శ్రీకాంత్ నర్సింలు శేఖర్ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- మిషన్ భగీరథ సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో ఏస్ ఈ శ్రీధర్ రావు

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** అన్ని గ్రామాలలో త్రాగినీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ ఇ శ్రీధర్ రావు, సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీకి మంచినీటి సరఫరా సహాయకులను నియమించారు. మంచినీటి సరఫరా లో సమస్యలు వచ్చినప్పుడు వాటి పరిష్కారానికి ఏ విధంగా చేయాలి అనే అంశాలపై సిబ్బందికి శిక్షణ నిర్వహించారు.మంగళవారం అచ్చంపేట డివిజన్ పరిధిలోని అన్ని మండల కేంద్రాలలోని రైతు వేదికలలో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. సందర్భంగా ఎస్ ఈ శ్రీధర్ రావు మాట్లాడు తూ నీటి సరఫరా లో సింగిల్ ఫేస్ మోటర్లు రిపేర్ వచ్చినప్పుడు ఏ విధంగా వాటిని పరిష్కరించాలి, వాటర్ ట్యాంకుల పరిశుభ్రత, హెచ్ పి పైపులు లీకేజీ అరికట్టుట జంక్షన్ ల వద్ద పైపుల మరమ్మత్తులు, మిషన్ భగీరథ నీటి సరఫరా లో పొందుపరిచిన అంశాలు,



మీరు కలుషితం కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు , గ్రామాలలో చేతిపంపులు మరమ్మత్తుల ప్రక్రియ తిరిగి వినియోగించే విధానంపై అధికారులు వారికి శిక్షణ ఇచ్చారు. అంతకంటే ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు కార్యక్రమంలో ది ఇల్లు సుధాకర్ సింగ్ సుదర్శన్ హేమలత బాబు బలరాం సందీప్ బాల్ రాజ్, సాయి, తదితరులు ఉన్నారు.



## రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన

- లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే జరిమానా తో పాటు జైలు శిక్ష
- ట్రాఫిక్ రూల్స్ పాటించండి రోడ్డు ప్రమాదాలను నివారించండి
- మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు
- బేగంపేట టిటిఐ ఎసిపి జి. శంకర్రాజు

**వారధి, న్యూస్, హైదరాబాద్:** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఎసిపి జి శంకర్ రాజు అన్నారు. హైదరాబాద్ కమీషనర్ సి.వి. ఆనంద్, ట్రాఫిక్ అడిషనల్ సి.పి. విశ్వ ప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం మేడ్చల్ లోని పోలీస్ ట్రైనింగ్ కాలేజీ విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మనమందరం క్రమ శిక్షణ కలిగిన డిపార్ట్మెంట్లో వున్నాము. ముందుగా మనం తప్పకుండ ట్రాఫిక్ నియమాలు పాటించాలి డిపార్ట్మెంట్ అధికారులకు సూచ్చారు . రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. రహదారుల పై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వలన రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అని వెల్లడించారు . డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పని సరిగ లైసెన్స్ తీసుకోవాలి అని చెప్పారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే జరిమాన తో పాటు మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారు అని తెలిపారు . ఈ సంవత్సరం 1530 మంది డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి టి.టి.ఐ బేగంపేట నందు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఎక్కువగా యువత ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి. అదే విదంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి . వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరమే అని తెలిపారు . కార్యక్రమములో సుమారు 300 మంది పోలీస్ ట్రైనీ విద్యార్థులు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర బాబు, అడిషనల్ డి.సి.పి, చీఫ్ లా ఇనుస్ట్రుక్టర్స్, అసిస్టెంట్ లా ఇనుస్ట్రుక్టర్స్, రిజర్వు ఇన్సపెక్టర్స్, ఇతర సిబ్బంది, వెంకట ప్రసాద్ హెచ్ జి అధికారి టి టి ఐ బేగంపేట పాల్గొన్నారు.



## మహబూబ్ నగర్ ఎంపి చేతుల మీదుగా సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల

**వారధి న్యూస్ మహబూబ్ నగర్, :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ఏర్పుల నాగరాజ్ , నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పంతిగి చిన్నయ్య ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30 రోజున సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరపున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం 2005 అవగాహన సదస్సు సంబంధించిన కరపత్రాలను మహబూబ్ నగర్ ఎంపీ గౌరవనీయులు శ్రీమతి డీకే అరుణమ్మ చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పి. రాజు , నారాయణపేట జిల్లా సభ్యులు గజలప్ప, సంద కృష్ణ,నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జి ఎడ్ల కుర్మయ్య, మక్తల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సునీల్ యాదవ్, నారాయణపేట అసెంబ్లీ అధ్యక్షులు గణేష్, కృష్ణ మండల అధ్యక్షుడు జిందప్ప, మద్దూరు మండల అధ్యక్షుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు .

## రాజ్యసభ సభ్యత్వానికి ఆర్ కృష్ణయ్య రాజీనామా

- వెంటనే ఆమోదించిన చైర్మన్
- ఆ స్థానం ఖాళీ అయిందంటూ బులెటిన్ విడుదల
- 2022లో కృష్ణయ్యను రాజ్యసభకు పంపిన వైసీపీ

**వారధి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ బీసీ నేత ఆర్.కృష్ణయ్య తన రాజ్యసభ సభ్యత్వానికి నిన్న రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను రాజ్యసభ చైర్మన్ నేడు ఆమోదించారు. 2022 జూన్‌లో ఆర్.కృష్ణయ్యను వైసీపీ రాజ్యసభకు పంపించింది. తెలంగాణకు చెందిన బీసీ నేతను రాజ్యసభకు పంపించడంపై అప్పుడు చర్చ జరిగింది. అయితే ఆయన అనూహ్యంగా నిన్న రాజీనామా చేశారు. వైసీపీకి 11 మంది రాజ్యసభ సభ్యులు ఉండగా, మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు ఇదివరకే రాజీనామా చేశారు. తాజాగా ఆర్.కృష్ణయ్య రాజీనామా లేఖను రాజ్యసభ చైర్మన్ ఆమోదించారు. దీంతో వైసీపీ రాజ్యసభ సభ్యుల సంఖ్య 8కి పడిపోయింది. ఆర్.కృష్ణయ్య స్థానం ఖాళీ అయిందంటూ రాజ్యసభ చైర్మన్ బులెటిన్ విడుదల చేశారు. అయితే ఆయన కాంగ్రెస్ లోకి వెళతారా, బీజేపీలోకి వెళతారా.. లేదంటే బీసీల తరపున మళ్లీ పోరాటం చేస్తారా అన్న చర్చ జరుగుతోంది.

## ఖాతాదారుల డబ్బు కాజేసిన బ్యాంకు ఉద్యోగి కి రిమాండ్

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** అచ్చంపేట ఎస్బిఐ బ్రాంచ్ లో ఖాతాదారుల డబ్బులను కాజేసిన బ్యాంకు ఉద్యోగి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన అచ్చంపేట సి ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం ఎస్బిఐ బ్యాంకులో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న భూమి రెడ్డి కిరణ్ కుమార్ స్వస్థలం కడప జిల్లా ప్రస్తుతం అచ్చంపేటలో 2018 సంవత్సరం నుంచి 2023 వరకు పనిచేస్తున్నాడు. ఎస్బిఐ (ఏడిబీ) బ్రాంచ్ లో అకౌంట్లు కలిగి ఉన్న అమాయకపు ఖాతాదారుల సేవింగ్ అకౌంట్ లో నుండి వారికి తెలియకుండా మోసపూరితంగా వారి ఖాతాలో ఉన్న డబ్బులను 1 కోటి 49 లక్షల 50 వేల రూపాయలను విత్ డ్రా చేసి వాటిని తన భార్య అయిన సోమాల ప్రశాంతికి మరియు అదే బ్రాంచ్ లో ఉన్న వివిధ అకౌంట్లోకి బదిలీ చేసి అట్టి డబ్బులను తన స్వప్రయోజనాలకు వాడుకొని ఖాతాదారులను బ్యాంకును మోసగించి నమ్మకద్రోహం చేసిన కిరణ్ కుమార్ ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగిపై బ్రాంచ్ మేనేజర్ ఫిర్యాదు మేరకు అచ్చంపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి. మంగళవారం సదరు ఉద్యోగి ని అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరుచగా అచ్చంపేట న్యాయమూర్తి నిందితుని కి రిమాండ్ విధించగా జైలుకు తరలించినట్లు ఆయన తెలిపారు.





# రూ.100 కోట్లతో ఊర్కొండ మండలాభివృద్ధి

- ఇప్పటికే మంజూరైన ఇండోర్ స్టేడియం
- ఆర్అండ్ బి, పీఆర్ విభాగాల నుంచి మరిన్ని నిధులు
- ఇతర మండలాలతో సమానంగా ఊర్కొండ అభివృద్ధి
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** జడ్చర్ల నియోజకవర్గం ఊర్కొండ మండలంలో రూ.100 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టనున్నామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఊర్కొండకు ఇప్పటికే ఇండోర్ స్టేడియం మంజూరు కాగా ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్ తదితర విభాగాల నుంచి దాదాపు రూ.100 కోట్లు మంజూరు కానున్నాయని ప్రకటించారు. ఊర్కొండను ఇతర మండలాలతో సమానంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఊర్కొండ మండలం ఇప్పలపాడ్ గ్రామంలో మంగళవారం ఆయన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లల పంపిణీని ప్రారంభించి అనంతరం ఏర్పాటైన సభలో ప్రసంగించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో ఊర్కొండ నిర్లక్ష్యానికి గురై అభివృద్ధికి నోచుకోలేకపోయిందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. అయితే ఈ మండల అభివృద్ధికి తాను ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని, అవసరమైన నిధులను తీసుకొచ్చి ఊర్కొండ మండలాన్ని జడ్చర్ల నియోజకవర్గంలోని ఇతర మండలాలతో సమానంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. జకినాలపల్లి లో చెరువు నిర్మాణం చేయాలని ప్రజలు కోరగా తాను చెరువు నిర్మాణాన్ని, నిధులను మంజూరు చేయించానని, ప్రస్తుతం దీనికి సంబంధించి టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. పంచాయితీ రాజ్ శాఖ ద్వారా రూ.5 కోట్ల నిధులు కూడా మంజూరయ్యాయని అన్నారు. ఊర్కొండ కు ప్రస్తుతం ఇండోర్ స్టేడియం కూడా మంజూరైయిందని వెల్లడించారు. ఇది కాకుండా మండలంలోని రోడ్ల నిర్మాణాల కోసం ఆర్ అండ్ బి ద్వారా రూ.60 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించామని, ఈ నిధులు మార్చి నెల నాటికి మంజూరు అవుతాయని చెప్పారు. అలాగే ఊర్కొండ లో ఎమ్మార్వో, ఎంపీడీఓ కార్యాలయాలకు భవనాలు లేవని ప్రస్తావించారు. వీటి కోసం రూ.16 కోట్లతో ఇంటి గ్రెటెడ్ భవన నిర్మాణాన్ని ప్రతిపాదించామన్నారు. ఇంటిగ్రెటెడ్ భవన నిర్మాణం మంజూరుకాకపోయిని ఈ రెండు కార్యాలయాలకు వేర్వేరుగా భవనాల నిర్మాణానికి రూ.5 కోట్ల చొప్పున నిధులు మంజూరు అవుతాయని వివరించారు. కాగా గత పదేళ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని పట్టించుకోని కారణంగా ఆర్థిక స్థోమత సహకరించకపోయినా ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలను చదివించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. వాస్తవానికి ప్రైవేటు పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని అభిప్రాయపడ్డారు. అయితే సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడమే ప్రభుత్వ పాఠశాలలకు శాపంగామారిందన్నారు. అయితే తాను జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఏ అవసరాలు ఉన్నాయో తెలపాలని కోరానని, అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయల అభివృద్ధికి రూ.18 కోట్ల వరకూ అవసరమౌతాయని ప్రాథమికంగా అంచనా వేసారని అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ నిధులను తాను ప్రభుత్వం నుంచి తీసుకొస్తానని, మరికొంత నిధులను పరిశ్రమలకు సంబంధించిన సీఎస్ఆర్ ద్వారా తీసుకొస్తానని, ఇంకా అవసరమైతే తాను సొంత నిధులను కూడా ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల అవసరాలన్నీ తీరేలా చూస్తానని, విద్యార్థులకు మంచి చదువులు అందేలా చేస్తామని కూడా ఆయన హామీ ఇచ్చారు. కాగా ఇప్పపాడ్, జకినాలపల్లి, బొమ్మరాజుపల్లి, జగబోయిన్ పల్లి, రాంరెడ్డిపల్లి, ముచ్చర్లపల్లి, ఊర్కొండ, ఊర్కొండ పేట్, రాచాలపల్లి, మాధారం, గుడిగానిపల్లి, రేవల్లి, తిమ్మన్నపల్లి గ్రామాల్లో అనిరుధ్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు షూలను పంపిణీ చేసారు.



## దళిత జర్నలిస్టు ఫోరమ్ కరపత్రం ఆవిష్కరించిన ఎంఎల్ఏ మేఘా రెడ్డి

**వారధి న్యూస్, పెబ్బేరు:** హైదరాబాద్ రవీంద్రభారతిలో ఈనెల 27న జరిగే దళిత జర్నలిస్టు ఫోరమ్ రాష్ట్ర చైతన్య సభ కరపత్రాలను పెబ్బేరు మార్కెట్ యార్డులో వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు, దళిత జర్నలిస్టులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. దళితులంతా ఐక్యతతో ఉండి అన్ని రంగాల లో సమానంగా ముందుకు రానించాలని సూచించారు. దళిత జర్నలిస్టుల హక్కులను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పెబ్బేర్ మార్కెట్ యాడ్ నూతన చైర్మన్ గౌని ప్రమోదినీ రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ, మార్కెట్ డైరెక్టర్లు, దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు గోరేటి రమేష్, నలవాలా విజయ్, పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్, దళిత జర్నలిస్టు పోరం ఉమ్మడి మండలాల అధ్యక్షులు గాడిమూడి మన్యం, జర్నలిస్టులు నజీర్, అబ్దుల్ హుస్సేన్, పెద్ది బాలరాజు, అతిఖ్ పాషా, నందీశ్వర్, ఎం రాములు, వై రాములు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీ హెడ్ కుక్ ఆకస్మిక మృతి



**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** పాలమూరు యూనివర్సిటీ బాయ్స్ హాస్టల్ లో హెడ్ కుక్ పనిచేస్తున్న గార్లపాడు కోయిల్కొండ మండల కేంద్రానికి చెందిన రాజశేఖర్ 36 సంవత్సరాలు అనారోగ్య కారణాలు వల్ల మృతి చెందారు ఈయనకు భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న పాలమూరు యూనివర్సిటీ ఉప కుల పతి అహ్మద్ నదీమ్ రిజిస్టర్ మధుసూదన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రాగాడ సానుభూతి తెలియజేశారు అతని కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని వారికి అండగా ఉంటామని అన్నారు




## స్వచ్ఛతహి సేవలో పాలమూరు యూనివర్సిటీ విద్యార్థుల భాగస్వామ్యం

**వారధి న్యూస్, మహబూబ్ నగర్ :** మంగళవారం స్థానిక పాలమూరు యూనివర్సిటీలో డాక్టర్ నూర్జహాన్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛత హి సేవ' అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా, ప్రిన్సిపాల్ డాక్టర్ నూర్జహాన్ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి కనీసం 100 మందికి స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం 300 రోజులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యమవుతూ, మూడు నుండి నాలుగు కిలోల ప్లాస్టిక్ సేకరిస్తే ఆరోగ్యకరమైన జీవనం సాగించవచ్చని తెలియజేశారు. డాక్టర్ ప్రభాకర్ ఈ కార్యక్రమాల ప్రాముఖ్యతను ప్రతిపాదిస్తూ, యూనివర్సిటీ పరిధిలో మాత్రమే కాకుండా సమాజంలోనూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా అవగాహన పెంచాలని అన్నారు.విద్యార్థులకు స్వచ్ఛత పాటించే ప్రతిజ్ఞ చేయించడంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, వాలంటీర్లు కూడా చురుకుగా పాల్గొన్నారు.



## మాదిగ భవన్ కు కేటాయించిన స్థలాన్ని అక్రమంగా ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బిక్కి వెంకటయ్య కు ఫిర్యాదు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు.

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** హైదరాబాదులోని ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయంలో కమిషన్ చైర్మన్ బిక్కి వెంకటయ్య ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మంగళవారం మేడి పాపయ్య ఆధ్వర్యంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లెపోగు శ్రీనివాస్ మాట్లాడుతూ మహబూబ్నగర్ పట్టణ కేంద్రంలోని సర్వే నెంబరు 25 ఏనుగొండ శివారులో గల ప్రభుత్వ భూమిలో గత ప్రభుత్వం మాదిగ భవన్ కోసం దాదాపు 460 గజాల స్థలాన్ని కేటాయించడం జరిగింది. అట్టి స్థలాన్ని సర్వేయరు,RI డిటి క్షేత్ర పరిశీలన చేసి ఎమ్మార్వో చే లొకేషన్ మ్యాప్ ఇవ్వడం జరిగింది . అన్ని కుల సంఘాలకు ఏదైతే లొకేషన్ మ్యాప్ ద్వారానే భూమిని కేటాయించిరో, మాదిగభవానికి కూడా అలాగే కేటాయించడం జరిగింది. కానీ మాకు కేటాయించి న స్థలంలో కొందరు అక్రమార్కులు, ఉద్దేశ పూర్వకంగా మా యొక్క భూమిని అక్రమంగా కబ్జా చేసి ఇంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది. ఇట్టి విషయమై గతంలో ఎమ్మార్వో కు మరియు ఆర్డీఓ అలాగే కలెక్టర్ కు ఫిర్యాదులు చేసిన వారు పట్టించుకోలేదు. కాబట్టి ఈరోజు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందనీ మా ఫిర్యాదుకు స్పందించిన చైర్మన్ ఫోన్లో మహబూబ్నగర్ ఆర్డీవో తో మాట్లాడి తక్షణమే ఆ స్థలం ఆక్రమించిన భూకబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఎమ్మార్పీఎస్ భవన్ కు యధా స్థానంలోనే మాదిగ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించి, నిర్మాణానికి సహకరించాలని ఆదేశించడం జరిగింది. ఇట్టి పిర్యాదు ను స్వీకరించి మాకు సానుకూలంగా స్పందించిన కమిషన్ చైర్మన్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ సందర్భంగా mrps రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దేలి జంబులయ్య మాదిగ గార్లు మాట్లాడుతూ తక్షణమే RDO మాదిగ భవన్ ను అక్రమంగా కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, యాద స్థానం లోనే మాదిగ భవన్ నిర్మాణానికి సహకరించాలనీ లేకపోతే MRPS రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెప్పి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దేలి జంబలయ్య హెచ్చరించారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు మేడి రమణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దేలి జంబులయ్య, రత్నం, రంజిత్, అన్వార్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ సేవా పథక దినోత్సవం

**వారధి న్యూస్, జడ్చర్ల :** స్థానిక డా. బూర్గుల రామ కృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జాతీయ సేవా పథక దినోత్సవం (NSS DAY) ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఉన్న ప్లాస్టిక్‌ను సేకరించి మున్సిపాలిటీ అధికారులకు అందజేశారు. కళాశాలలోని సెమినార్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. జి. సుకన్య అధ్యక్షత వహించారు.

**సేవా పథకంలో నిస్వార్థత**

ప్రిన్సిపాల్ డా. సుకన్య మాట్లాడుతూ, సేవ అనేది నిస్వార్థంగా చేయాల్సినదని, ప్రకృతి మనకు అలా నిస్వార్థ సేవ చేస్తుందని పేర్కొన్నారు. NSSలో వాలంటీర్‌గా చేరిన ప్రతివ్యక్తి జీవితాంతం వాలంటీర్‌గా ఉండవచ్చని, NSS ఈ కళాశాలలో చెరగని ముద్ర వేసిందని ఆమె తెలిపారు. విద్యార్థులు సామాజిక సేవ ద్వారా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు.

**NSS తో కళాశాల అభివృద్ధి**

NSS ప్రోగ్రాం ఆఫీసర్ డా. సదాశివయ్య మాట్లాడుతూ, కళాశాలలోని బొటానికల్ గార్డెన్ మరియు ఇన్స్ట్రుమెంటేషన్ రూమ్ లాంటి ప్రాజెక్టులు NSS ద్వారానే సాధ్యమయ్యాయని గుర్తుచేశారు. గతంలో విద్యార్థులు రిపబ్లిక్ డే పరేడ్ కోసం ఢిల్లీకి వెళ్ళిన వివరాలను పంచుకున్నారు. యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ డా. నంద కిషోర్ NSS ఆవిర్భావం మరియు దాని ప్రాశస్త్యాన్ని వివరించారు. యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ డా. మాధురి మాట్లాడుతూ, NSS జీవితానికి క్రమశిక్షణను అలవాటు చేస్తుందని పేర్కొన్నారు.

**విద్యార్థులకు బహుమతుల ప్రధాన**

ఉపన్యాసం, వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మోహన్ జెంట్స్ వేర్ యజమాని మరియు కళాశాల పూర్వ విద్యార్థి రామమోహన్ గారు ఈ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు నందకిశోర్, డా. సదాశివయ్య, డా. మాధురి, ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు సతీష్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, నరసింహులు, వెంకటయ్య, నాగలక్ష్మి, జగన్, నాగరాజు, అదిల్, నరసింహులు పాల్గొన్నారు.

# ఓల్డ్ జైల్ ఖానా వెనకాల ఉన్న భవనం కుప్పకూలింది

- భారీ వర్షా ల కారణంగా పురాతన భవనం నేలమట్టం
- ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు
- మా జీవనాధారం కోలిపోయాం
- మరచోట దర్జా దుకాణాలు ఏర్పాటు చేయాలని కోరిన నిర్వాహకులు
- నేడు కుప్పకూలిన పురాతన భవనాన్ని సందర్శించనున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్





**వారధి న్యూస్, హైదరాబాద్ :** సికింద్రాబాద్ ఎడ తెరప లేని భారీ వర్షాల కారణంగా సికింద్రాబాద్ మొండా డివిజన్ లో ఓల్డ్ జైల్ ఖాన వెనకాల ఉన్న జి హెచ్ ఎం సి పురాతన భవనం కుప్పకూలింది. ఏండ్ల సంవత్సరాల నుండి టైలర్ దుకాణాలు నిర్వహిస్తారు. ఇటీవల కురిసిన వర్షం కారణంగా ఈ పురాతన భవనం స్లాబ్ పేక్కులు చిన్న చిన్నగా ఊడిపడడంతో భయంతో ఉలిక్కిపడి బయటకు పరిగిలెత్తిన టైలర్ దుకాణం నిర్వాహకులు. క్రమంలో ఒకరికి కాలు బొటనలుకు చిన్న గాయం ఏర్పడింది. స్థానికులు సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకొని అక్కడ పరిస్థితి చక్కదిద్దిన ఫైర్ సిబ్బంది,మార్కెట్ పోలీసులు. ఎడతెరపలేని వర్షాలు కురుస్తుండడంతో ఇలాంటి పురాతన భవనాలకు ముప్పు పోచి ఉందని జిహెచ్ఎంసి అధికారులు తెలిపారు. ఇలాంటి పురాతన భవనాలు మరి ఎక్కడైనా ఉంటే జీఎస్ఎంసి అధికారులకు తెలపాలని సూచించారు. ఈ పురాతన భవనానికి ఎన్నో ఏళ్ల నుంచి ప్రతి నెలా జి హెచ్ ఎం సి అధికారులకు కిరాయి చెల్లిస్తున్నము అని టైలర్ దుకాణం నిర్వాహకులు తెలిపారు. జీవన ఉపాధి అయిన ఈ భవనం కూలిపోవడంతో నిరాశ్రయులుగా మిగిలిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధించిన అధికారులు మరొకచోట టైలర్ దుకాణలకు నిర్వహించుకోవటానికి అవకాశం కల్పించాలని సంబంధించిన అధికారులను కోరారు. ఈ పురాతన భవనం కూలడంతో లోపల ఉన్నకుట్టు మిషన్స్ తో పాటు బట్టలు, వస్తు సామాగ్రి పూర్తిగా ద్వజం అయ్యాయి అని రోదించారు . ఈ సంఘటన లో ఎలాంటి ప్రాణహాని జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నేడు నేలకొరిగిన పురాతన భవనాన్ని అధికారులతో కలిసి సందర్శించి అక్కడ జరిగిన సంఘటన పై అడిగి తెలుసుకుంటానని తెలిపారు .టైలర్ దుకాణం నిర్వాహకులను ఆదుకుంటామని తెలిపారు.



## జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉంటాం

**వారధి న్యూస్, అచ్చంపేట:** జర్నలిస్టు కుటుంబాలకు టీయూడబ్ల్యూజే(ఐజేయూ) అండగా ఉంటుందని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్, రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ బొగ్గులపల్లి రామ్ రెడ్డి అన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మూడావత్ రాములునాయక్ మాతృమూర్తి మూడావత్ లక్ష్మి మంగళవారం మరణించింది. విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు, స్థానిక జర్నలిస్టులు రాములునాయక్‌ను లింగాల మండల అప్పాయిపల్లిలో పరామర్శించారు. పరామర్శించిన వారిలో నాయకులు కర్ణయ్య, శ్రీనివాసరావు, యాదగిరి, మాధవ రెడ్డి రాము, సాయిబాబు, శ్రీధర్, గోపి, స్థానిక జర్నలిస్టులు లక్ష్మిపతి, రవి తదితరులు పాల్గొన్నారు.



## శిథిలావస్థలో ఉన్న భవనం కూలిపోయిన సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

- నష్టపోయిన దర్జా దుకాణం నిర్వాహకులకు ఒక్కొక్కరికి రూ. 20 వేలు ఆర్థిక సాయం తలసాని
- ఎన్నో సంవత్సరాల నుంచి దర్జా దుకాణాల నిర్వహిస్తున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలి



**వారధి న్యూస్, హైదరాబాద్:** శిథిలావస్థలో ఉన్న భవనం కూలిపోయిన ఘటనలో నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఏమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి మోండా మార్కెట్ లోని ఓల్డ్ జైల్ ఖానా వెనుక గల జిహెచ్ఎంసి కి చెందిన పురాతన భవనం కూలిపోయి పక్కనే ఉన్న షాపులపై పడిపోయింది. ఈ ప్రమాదంలో 6 టైలర్ షాపులు కూలిపోయాయి. విషయం తెలుసుకున్న ఏమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం రాత్రి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితులను పరిశీలించారు. ఎన్నో సంవత్సరాల నుండి టైలరింగ్ వృత్తిని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న 20 పేద కుటుంబాలు ఈ ఘటనతో తీవ్రంగా నష్ట పోయాయని ఈ సంఘటన చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. షాపులు కూలిపోవడం వలన కుట్టు మిషన్ లు ధ్వసం కావడమే కాకుండా దసరా పండుగ సందర్భంగా కుట్టేందుకు అనేక మంది ఇచ్చిన దుస్తులు కూడా ఎందుకు పనికిరాకుండా పోయాయని బాధితులు ఏమ్మెల్యే ఎదుట కన్నీరుమున్నీరుగా విలపించారు. స్పందించిన ఆయన ఒక్కో బాధిత కుటుంబానికి తన వ్యక్తిగతంగా 20 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. షాపులు కూలిపోయినందున వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసి ఆదుకోవాలని అన్నారు. ఏమ్మెల్యే వెంట టౌన్ ప్లానింగ్ ఏసీపీ నర్సింగ్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, మహేష్, మహేందర్, అమర్, చంద్రప్రకాశ్ తదితరులు ఉన్నారు.



## నాలాల దగ్గర నివసించే వారు జాగ్రత్తగా ఉండాలి

- విద్యుత్ స్తంభాలు దగ్గరికి వెళ్లాకండి
- సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా బస్తీలను శుభ్రంగా ఉంచండి
- మెట్టుగూడ డివిజన్ కార్పొరేటర్ రాసూరు సునీత

**వారధి న్యూస్, హైదరాబాద్ :** మెట్టుగూడ డివిజన్‌లో చింతబాయి ప్రాంతంలో భారీ వర్షాల నేపథ్యం తో కార్పొరేటర్ రాసూరు సునీత పర్యటించారు. భారీ వర్షాల కారణంగా నాలాల దగ్గర నివసించే చిరు వ్యాపారులు జాగ్రత్తగా ఉండాలని వారికి ఆమె సూచించారు. గత కొన్ని రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తుండడం వల్ల నాలాల దగ్గర , కరెంటు ఫోల్స్ దగ్గర ప్రమాదం ముప్పు ఉంటుందని, ప్రజలు అప్రభాతం గా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే కానీ బయటికి రావద్దని ప్రజలకు అని అన్నారు . చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మీ బస్తీలో ఏమైన సమస్య లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం మెండుగా ఉంటాయి, మీ బస్తిలో చెత్త చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె వెల్లడించారు.





## క్రీడలతో మానసిక ఉల్లాసం శరీర దృఢత్వం

- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో కూడా ప్రతినిత్యం పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం కలగడమే కాకుండా శరీర దృఢత్వం ఏర్పడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యతోపాటు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముందుకు రావడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు క్రీడలలో రాణించి నియోజకవర్గం పేరు ప్రతిష్టాలను జాతీయస్థాయిలో తీసుకురావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు తీర్చి దిద్దాలని అందుకు కావలసిన అవసరాలను తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనేక మంది క్రీడాకారులు క్రీడలలో రాణించి సేవా కార్యక్రమాలలో భాగస్వాములు అవుతున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ప్రతిభను చాటాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## పొగాకు నియంత్రణలో యువత భాగస్వామ్యం కావాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి

**వారధి జ్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** మానవుడి ఆయుష్షును క్షీణింప చేసే పొగాకు వినియోగాన్ని నియంత్రించేందుకు యువత భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని ప్రజలను చైతన్యం చేయడంలో విద్యార్థుల పాత్ర కీలకమని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వరాజ్య లక్ష్మి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని నాగనూల్ కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 60 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గ్రామాలను పొగాకు రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులు తల్లిదండ్రులను చైతన్యం చేయాలని విద్యార్థులు యువత భాగస్వామ్యంతోనే కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు. సిగరెట్ మరియు ఇతర పొగాకు ఉత్పత్తులను వినియోగించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలు ఏర్పడి మృత్యువును కొనితెచ్చుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు వైద్యాధికారి డాక్టర్ వెంకట దాస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్ డిపిఓ రేనయ్య వైద్యాధికారి నారాయణస్వామి ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి సూపర్వైజర్లు ఆరోగ్య కార్యకర్తలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## బీసీలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలి

- గత ప్రభుత్వం లో బీసీలను అనుగదొక్కింది
- రాజాధికారంతోనే బీసీల అభివృద్ధి కి సాధ్యం
- రాబోయేది బీసీల రాజ్యమే
- ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య

**వారధి న్యూస్, హైదరాబాద్ :** బీసీ లను గత ప్రభుత్వం లో అనగదొక్కిందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య అన్నారు.సికింద్రాబాద్ రేజిమెంటల్ బజార్ లోని ఓ హోటల్ లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.బీసీలు ఐక్యంగా ఉండి తమ తమ హక్కులను సాదించుకునేందుకు పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఎస్సీ ,ఎస్టీ కులాలు ఏ విధంగా ఐక్యంగా ఉంటరో, అదేవిధంగా బీసీలంతా ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. బీసీలు అన్నిరంగాల్లో రాణించటానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోషహిస్తుందని అయన అన్నారు. అధిక జనాభా ఉన్న బీసీలు ఒక తాటిపైకి వచ్చి రాజాధికారం దిశగా ప్రతి ఒక్కరు అడుగు వేయాలని ఆయన బీసీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బీసీ సంఘం నాయకులు అధ్యక్షకార్యదర్శులు తిరుపతయ్య,నిరంజన్, యూనియన్ నేతలు ఏం.గోపికృష్ణ ,పాశం ప్రభాకర్,కమలాకర్, నరసింహ,వెంకటేష్,శివ ప్రసాద్,ఎంపీపీ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## సీఎం స్వంత గ్రామం కొండారెడ్డిపల్లి లో సోలార్ విద్యుత్ పైలెట్ ప్రాజెక్టు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- సోలార్ విద్యుత్ పనులను అధికారులు త్వరితగతిగా పూర్తి చేయలి
- టీజిఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** సీఎం స్వంత గ్రామం కొండారెడ్డిపల్లి లో సోలార్ విద్యుత్ పైలెట్ ప్రాజెక్టు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని టీజిఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ హైదరాబాద్ నుండి మంగళవారం జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ అధికారులతో కొండారెడ్డిపల్లి సౌర విద్యుత్ పనులపై గూగుల్ మీ ట్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నుండి విద్యుత్ శాఖ అధికారులు తో జిల్లా కలెక్టర్ పాలొగొన్నారు. టీజిఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం సోలార్ విద్యుత్ ను వినియోగించుకునే ప్రయత్నంలో భాగంగా, పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా సోలార్ విద్యుత్ కు మార్చే ప్రయత్నం లో కింద ఎంపిక చేసిన కొండారెడ్డిపల్లి గ్రామం లో అధికారులంతా సోలార్ విద్యుత్ పై అందుకు కావలసిన కార్యాచరణ ప్రణాళికను వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, తాను త్వరలో గ్రామాన్ని సందర్శిస్తానని సీఎండి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండారెడ్డిపల్లి గ్రామంలో సోలార్ విద్యుత్ పై కొనసాగుతున్న పనులపై కలెక్టర్ సిఎండికి వివరించారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలోని గృహ అవసరాలకు సంబంధించి 499 సర్వీస్ కనెక్షన్లు ఉన్నాయని, వాణిజ్య అవసరాలకు సంబంధించి 66 సర్వీస్ కనెక్షన్లు, పరిశ్రమలకు సంబంధించి 10 సర్వీస్ కనెక్షన్లు, వ్యవసాయ కనెక్షన్లు 867 ఉన్నాయని, విద్యుత్ దీపాలకు సంబంధించి ఏడు కనెక్షన్లు ఉన్నాయని, విద్యకు సంబంధించి రెండు కనెక్షన్లు ఉన్నాయని వీటన్నిటికీ కావాల్సిన ఓల్టేజ్. దానికి తగ్గ ప్రణాళికలు సిద్ధం గ వున్నాము అని తెలిపినారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న గ్రామంలో సోలార్ విద్యుత్ పైలట్ ప్రాజెక్టు ద్వారా రైతులు, గృహ సముదాయాలు, కుటుంబాల వారీగా పేర్లు నమోదు తదితర అంశాలను రానున్న మూడు రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపినారు.

**అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులు తో మాట్లాడుతూ**

రాష్ట్రంలోనే ప్రథమంగా కొండారెడ్డిపల్లి గ్రామంలో సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు, కాలుష్య రహిత పర్యావరణ హిత ఇంధన వినియోగం కొరకు సౌర విద్యుత్ ఉత్పత్తి ని చేపట్టి వినియోగంలోనికి తీసుకువచ్చే పనులను అధికారులు అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. గ్రామంలో సోలార్ ప్రాజెక్టుకు కావలసిన భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వంగూర్ తాహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు.కొండ రెడ్డి పల్లి గ్రామం అభివృద్ధి నోడల్ అధికారి డాక్టర్ జివి రమేష్, జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, డిపిఓ రామ్మోహన్ రావు విద్యుత్ శాఖ డిఈ శ్రీధర్ శెట్టి విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



### చైల్డ్ ఫోర్నోగ్రఫీ అంశంపై మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును తప్పుపడుతూ

## సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును స్వాగతిస్తున్నాం

- రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్

**వారధి న్యూస్, వనపర్తి టౌన్:** రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ చైల్డ్ పోర్నోగ్రఫీ అంశంపై గతంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును తప్పుపడుతూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించామన్నారు. ఈ కేసును పరిశీలించిన సుప్రీంకోర్టు పిల్లలకి సంబంధించిన ఏదైనా పోర్న్ వీడియోలను మొబైల్ ఫోన్లో డౌన్లోడ్ చేసి స్టోర్ చేసిన వ్యక్తికి రూ.5 వేలకు తక్కువ కాకుండా జరిమానా విధిస్తారన్నారు. అతనే మళ్లీ తప్పు చేస్తే రూ.10 వేలకు తక్కువ కాకుండా పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని, వీడియోలను ఎవరికైనా షేర్ చేయడం గాని, డౌన్లోడ్ చేసినట్టు గాని తేలితే జరిమానాతో పాటు మూడు నుంచి ఐదేండ్ల జైలు శిక్ష , వీడియోలతో బిజినెస్ చేయడానికి ప్రయత్నిస్తే ఏడేండ్ల జైలు శిక్ష, జరిమానా చెల్లించాల్సి ఉంటదని చిన్నమ్మ థామస్ సుప్రీంకోర్టు తీర్పును వివరించారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మరియు కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్, యక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థలు బాలల హక్కుల కోసం, బాల కార్మిక వ్యవస్థకు, బాల్యవివాహాలు, అక్రమ రవాణా, పిల్లలపై లైంగిక వేధింపులకు వ్యతిరేక పోరాటం చేస్తున్నామని అన్నారు.జనవరి 112024 మద్రాస్ హైకోర్టు వెలువరించిన తీర్పు.చైల్డ్ పోర్నోగ్రఫీ వీడియోలను డౌన్ లోడ్ చేసుకున్నాడనే ఆరోపణలపై 28 ఏండ్ల యువకుడిని మద్రాస్ పోలీసులు అరెస్టు చేసి పోక్సో చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టులో ప్రవేశ పెట్టారన్నారు . ఆ యువకుడు మద్రాసు హైకోర్టును ఆశ్రయించాడన్నారు. పోక్సో, ఐటీ చట్టాల ప్రకారం యువకుడు కేవలం వీడియోలు చూశాడు కాని ఇతరులకు పంపలేదు కావున మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ ఎన్. ఆనంద్ వెంకటేశ్ చైల్డ్ పోర్నోగ్రఫీని చూడటం తప్పేమీ కాదని జనవరి 112024 హైకోర్టు తీర్పు చెప్పిందన్నారు. ఈ తీర్పును సవాలు చేస్తూ పిల్లల హక్కుల కోసం పోరాడే జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ అలైన్స్ అనే సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించిందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు మరియు సభ్యులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి అభివృద్ధి పై సమీక్షా సమావేశం

**వారధి న్యూస్, మంచిర్యాల :** బెల్లంపల్లి నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలపై మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీఎఫ్ఓ, బెల్లంపల్లి ఆర్డీవో, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సమీక్షలో నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, వాటి అమలుకు సంబంధించి అధికారులు చర్చించారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో పలు ప్రధాన ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు.

## నాంపల్లి మండలంలో పోషణ మాసం కార్యక్రమం

- **విద్యార్థులకు సీజన్ వ్యాధులపై అవగాహన**



**వారధి న్యూస్, నాంపల్లి:** పోషణ అభియాన్ పోషణ మాసం కార్యక్రమం కింద, మంగళవారం నాడు పెద్దాపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో వైద్యాధికారి డాక్టర్ తరుణ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్ అస్రత్ ఉన్నీస ఆదేశాల మేరకు మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా అమలు చేయబడింది.డాక్టర్ తరుణ్ మాట్లాడుతూ, "కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ వారం పాటు పోషణ అభియాన్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయి" అని తెలిపారు.ఈ సందర్భంగా, 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించి, రక్తహీనతపై అవగాహన కల్పించారు. రక్తహీనత నివారణకు సరైన పోషకాహారం తీసుకోవడం, ఇతర జాగ్రత్తలు పాటించడం వంటి విషయాలను విద్యార్థులకు వివరించారు.
ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎంపీడీవో మేరీ స్వర్ణలత, పాఠశాల మరియు అంగన్వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## హర్షగూడ గ్రామం తుక్కుగూడ మున్సిపాలిటీలో విలీనం

- **గ్రామస్తుల హర్షం**

**వారధి న్యూస్ ,మహేశ్వరం:** నియోజకవర్గంలో ఉన్న తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడ గ్రామాన్ని విలీనం చేసిన ప్రభుత్వం, గ్రామస్తులలో ఆనందం నెలకొంది. పిఆర్ఓసి నం.720450/2024/ఎఫ్1 ప్రకారం, తెలంగాణ రాష్ట్ర కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో హర్షగూడ గ్రామపంచాయతీని తుక్కుగూడ మున్సిపాలిటీలో విలీనం చేయడం జరిగింది.సోమవారం, హర్షగూడ గ్రామ పంచాయతీ రికార్డులను జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో అధికారికంగా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కాంటేకార్ మధుమోహన్, వైస్ చైర్ పర్సన్ భవాని వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ పి.శైలజ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్ రామ్, హర్షగూడ పంచాయతీ కార్యదర్శి మనీష రెడ్డి, మాజీ సర్పంచ్ పాండు నాయక్, ఉప సర్పంచ్, కౌన్సిల్ సభ్యులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు. హర్షగూడ గ్రామస్తులు తమ గ్రామం మున్సిపాలిటీ భాగస్వామ్యం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రుల తనిఖీ

- **నేడు మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటన**

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** ఈనెల 25న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, మరియు మహబూబ్ నగర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి దామోదరం రాజనర్సింహ, ఎక్సైజ్, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో, జడ్చర్ల నియోజకవర్గంలో పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద నిర్మాణంలో ఉన్న ఉదండాపూర్ రిజర్వాయర్ పనులను మంత్రులు పరిశీలించనున్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం, మంత్రుల బృందం 25న ఉదయం 8 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి, ఉదయం 9 గంటలకు ఉదండాపూర్ రిజర్వాయర్‌కు చేరుకోనున్నారు.రిజర్వాయర్ పరిధిలో జరుగుతున్న ఆర్ అండ్ ఆర్ (పునరావాసం మరియు పునః ప్రారంభం) పనులను మంత్రులు తనిఖీ చేసి, అనంతరం ఉదయం 10 గంటలకు జోగులాంబ గద్వాల జిల్లాకు పయనమవుతారని కలెక్టర్ తెలిపారు.




## లార్డ్స్ పాఠశాల విద్యార్థినికి ప్రతిభ పురస్కారం

**వారధి న్యూస్, బాలాపూర్:** మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలో ఉన్న లార్డ్స్ పాఠశాల విద్యార్థిని మనోజ్ఞ, జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో రెండవ స్థానం సాధించడం పట్ల లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, "చదువుతో పాటు మనోవిజ్ఞాన పోటీల్లో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించడం మా పాఠశాల ముఖ్య లక్ష్యం" అని అన్నారు. విద్యార్థిని మనోజ్ఞకు ఇది చిన్ననాటి నుంచే అలవాటు పడిన దాని ఫలితమని, ఆమెను జిల్లా స్థాయి పోటీల్లో విజయం సాధించేలా చేసిన ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు.వైస్ చైర్మన్ భైర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థులు చదువులోనే కాకుండా ఇతర ప్రతిభను కూడా వెలుగులోకి తెచ్చేలా పోటీలు నిర్వహించి ప్రోత్సహిస్తున్నాము" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో లార్డ్స్ పాఠశాల డైరెక్టర్ సిద్దాల శ్రీలత, ప్రధాన ఉపాధ్యాయులు మరియన్, మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

# యువకులే దేశ ప్రగతికి పట్టుకొమ్మలు

## ఆలోచన విధానంలో యువతకు మార్పు రావాలి

**వారధి న్యూస్, షాద్ నగర్:** నేటితరం యువత సమాజంలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవడం అత్యంత ముఖ్యమైన అంశమని సామాజిక విశ్లేషణాత్మక రిపోర్టర్ దిర్శిణం శంకర్ సూచిస్తున్నారు. యువతలో ఆలోచనా విధానంలో మార్పు రావాలి.ఇది వ్యక్తిగతాభివృద్ధి, సమాజాభివృద్ధి మరియు ఆలోచనా స్వేచ్ఛకు దోహదం చేస్తుందని,ప్రశ్నించడం ద్వారా యువత కొత్త విషయాలను నేర్చుకోవడమే కాకుండా, సమాజంలోని సాంప్రదాయాలను, నైపుణ్యాలను, మరియు వ్యవస్థలను సవాలు చేయగలుగుతుంది.
దేశానికి గొప్ప సంపద యువత ధైర్యం లో భగత్ సింగ్ ల, పోరాటపటిమలో సుభాష్ చంద్రబోస్ ల ,ఆశయ సాధనలో శతకర్ణిలా, సాహసంలో కొమరం భీమ్లా, విప్లవ ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు, శాంతి సహనంలో గాంధీల, ప్రాణత్యాగంలో వీర సవర్కర్ల, తిరుగుబాటు ఉద్యమంలో రాణి రుద్రమల, సంఘసంస్కరణలో లాలా జపతి రాయిగా, చట్టాల రూపకల్పనలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లా, గర్జించే పులిలా వేటాడే సింహంలా విజ్ఞాన సముద్రం లాంటి వివేక నందుడిల, మహనీయుల ఆలోచనల విధానాన్ని అనుసరించి వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.

**ప్రశ్నించే తత్వం వల్ల కలిగే ప్రయోజనాలు**

ప్రశ్నించడం ద్వారా వ్యక్తులు సాంప్రదాయిక ఆలోచనల నుండి దూరంగా ఉండి సరికొత్త, సృజనాత్మక ఆలోచనలు రాబట్టగలరు.నూతన ఆలోచనలకు దారితీస్తుంది. ప్రశ్నించడం ద్వారా యువతలో తర్కం మరియు విశ్లేషణాత్మక ఆలోచనా శక్తి పెరుగుతుంది, ఇది సమస్యలను మంచి దారిలో పరిష్కరించేందుకు దోహదపడుతుంది.తర్కశాస్త్రం మరియు విశ్లేషణాత్మక ఆలోచన అభివృద్ధి. ప్రశ్నించే తత్వం వల్ల వ్యక్తులు తమ స్వంత ఆలోచనలు, అభిప్రాయాలు కలిగి, వాటిని మరింత మెరుగుపర్చుకునే సామర్థ్యాన్ని పొందుతారు. స్వతంత్ర ఆలోచనలు పెరుగుతాయి. ప్రశ్నించే యువత సామాజిక అన్యాయాలను, అప్రజాస్వామ్య అంశాలను సవాలు చేసి, సమాజంలో మార్పు తీసుకురావడానికి ముందు వరుసలో నిలుస్తారు.సామాజిక మార్పును తీసుకువస్తారు.

**ఎలా అలవర్చుకోవాలి**

ప్రతి ఒక్కరు విద్యార్థి దశనుంచే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకుంటే సమాజంలో అవినీతిని నియంత్రించి దేశ అభివృద్ధికి పాటుపడతారు. సమాజంలో జరిగే అన్యాలను ఎదిరించి పోరాడుతారని తద్వారా సమాజంలో సమాన హక్కులు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. విద్యా విధానంలో మార్పులు తీసుకువచ్చి విద్యార్థులు క్లాస్‌రూమ్‌లలో ఆలోచనాత్మకంగా ప్రశ్నించడానికి, డిబేట్స్ మరియు డిస్కషన్‌లలో పాల్గొనడానికి ప్రోత్సాహం ఇవ్వాలి. ఒక శ్రద్ధగల వాతావరణం కల్పించి కుటుంబం, పాఠశాల, మరియు సమాజం ప్రశ్నలను స్వీకరించే మరియు చర్చించే వాతావరణం కల్పించాలి. నిరంతర చింతన చేసి ప్రతి విషయాన్ని వివరంగా ఆలోచించడం, పరిశీలించడం, మరియు ప్రశ్నించడం అనే స్వభావాన్ని అలవర్చుకునేలా చేయాలి. ఈ విధంగా, యువత ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవడం ద్వారా వ్యక్తిగత మరియు సమాజంలో ప్రగతి సాధ్యమవుతుంది.



సామాజిక నేత,విశ్లేషణాత్మక రిపోర్టర్
దిర్శిణం శంకర్



## బాధితురాలని పరామర్శించి ఎల్ఒసిని అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి..

**వారధి న్యూస్, శ్రీరంగాపూర్ :** మండల కేంద్ర పర్యటనలో భాగంగా శ్రీరంగాపూర్ మండలం అంబేద్కర్ కాలనీ చెందిన కే మానస గత 15 రోజుల క్రితం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో హార్ట్ సర్జరీ చేయించుకోగా వారిని మంగళవారం శ్రీరంగాపురంలో వారి స్వగృహం నందు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పరామర్శించి,బాధితురాలు త్వరగా కోలుకోవాలని అన్నారు.అలాగే బాధితురాలికి తక్షణ సహాయంగా రెండు లక్షల ఎల్ఓసిని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అందజేశారు. విద్యార్థి చదువులకు తాను అండగా ఉంటానని,వారి కుటుంబ సభ్యులతో మేఘారెడ్డి మాట్లాడి వారికి ధైర్యం ను కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, మండల కాంగ్రెస్ నాయకులు వాయిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కొత్త వ్యవసాయ మార్కెట్ కమిటీలు నియమం

- **కూకట్ పల్లి చైర్ పర్సన్ గా కొండకింది పుష్పారెడ్డి**



**వారధి న్యూస్, బాలానగర్:** తెలంగాణ రాష్ట్ర పరిధిలో పలు జిల్లాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లతో పాటు కొత్త పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కొత్త కమిటీలలో మొత్తం 18 మంది సభ్యులు ఉన్నారు.కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా కొండకింది పుష్పారెడ్డి, వైస్ చైర్మన్ గా జి. ప్రకాష్ ముదిరాజ్‌ను నియమించారు. ఈ విషయాన్ని ఏపీసి కార్యదర్శి రఘునందన్ రావు ప్రకటించారు. కొండకింది పుష్పారెడ్డి, నూతన పాలక వర్గం రెండు సంవత్సరాల కాలానికి పని చేయనున్నారు. ఈ సందర్భంగా, ఆమె మంగళవారం బాలనగర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, "గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించాలని భావిస్తున్నాను" అని తెలిపారు.తనకు ఈ పదవి బాధ్యతలు రావడానికి కృషి చేసిన కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్, ఇతర నాయకులు, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, రైతుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆమె ప్రకటించారు.

## హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు, రూ. 3 వేల జరిమానా

**వారధి న్యూస్, కామారెడ్డి:** 2019 లో జరిగిన హత్య కేసులో ఇద్దరు నిందితులకు నిజామాబాద్ స్పెషల్ ఎస్సీ/ఎస్టీ కోర్టు జీవిత ఖైదు, రూ. 3 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును జిల్లా ఎస్పీ సింధుశర్మ తెలిపారు.ఈ ఘటన 2019 ఆగస్టులో బాన్సువాడ మండలం జేకే తాండాలో చోటు చేసుకుంది, అక్కడ బోడ శోభన్ (30) తన భార్య బోడ అరుణ (28) కనబడడం లేదని ఫిర్యాదు చేశాడు. అంగీకరించని ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదైంది.పరిశోధనలో, ముద్దెల్లి గ్రామానికి చెందిన ఓటనల్ల కాశమని, ఆ గ్రామానికి చెందిన బాలయ్య ను అరెస్టు చేయడం జరిగింది. కాశమని, భర్త అంజయ్య జేకే తాండా కు చెందిన బోడ అరుణతో అక్రమ సంబంధం కలిగి ఉన్నట్లు తెలిసింది.అక్రమ సంబంధానికి కారణంగా, కాశమని, అరుణను చంపాలని బాలయ్యకు చెప్పి కొంత నగదు ఇచ్చాడని ఎస్పీ తెలిపారు. బాలయ్య అరుణను తన ఇంటి వద్ద నుండి తీసుకెళ్లి, అక్కడే హత్య చేశాడు.ఈ కేసులో సాక్షులను విచారించి, కోర్టు సమక్షంలో నిందితులపై ఆరోపణలు రుజువు అయ్యాయని జిల్లా ఎస్పీ తెలిపారు. నిజామాబాద్ స్పెషల్ ఎస్సీ/ఎస్టీ కోర్టు న్యాయమూర్తి టి. శ్రీనివాస్ నిందితులకు జీవిత ఖైదు మరియు జరిమానా విధించిన తీర్పు వెలువరించారు. ఈ కేసులో విచారణ జరిపిన బాన్సువాడ డిఎస్పి ఆర్. దామోదర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, ప్రస్తుత డిఎస్పి సత్యనారాయణ, పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ బి. వసంత్ కుమార్ మరియు ఇతరులపై జిల్లా ఎస్పీ అభినందనలు తెలియజేశారు.




## రేషన్ డీలర్ల సంక్షేమం కోసం ఉద్యమం: మునుగోడు నుండి భారీ తరలివెళ్ళింపు

**వారధి న్యూస్, మునుగోడు:** రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ పటాన్ చెరులో నిర్వహించిన భారీ బహిరంగ సభకు మునుగోడు రేషన్ డీలర్ల సంఘం తరపున మండల అధ్యక్షుడు ఉడుత సైదులు ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు.ఈ సందర్భంగా ఉడుత సైదులు మాట్లాడుతూ, "2023 ఎమ్మెల్యే ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రతిపాదించినట్లు ప్రతి రేషన్ డీలర్‌కు నెలకు ₹5,000 గౌరవ వేతనం అందించాలన్న హామీని ప్రభుత్వం నెరవేర్చాలని" ప్రభుత్వాన్ని కోరారు మునుగోడు మండల రేషన్ డీలర్లు ఈ సభలో ముఖ్యంగా పాల్గొని, తమ హక్కుల కోసం మద్దతు తెలిపారు.



## నూతన అధికారులకు దిశానిర్దేశం

*** రాచకొండ సిపి సుధీర్ బాబు**

**వారధి న్యూస్, మల్కాజిగిరి:** రాచకొండ సిపి సుధీర్ బాబు, నూతనంగా ఎంపికైన 56 మంది ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ అధికారులకు మంగళవారం మార్గదర్శనం చేశారు. ఆయన రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో, కొత్త అధికారులు విధి నిర్వహణకు ప్రాథమిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్ భావనను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.కమిషనర్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ ప్రాధాన్యతను వివరించి, పలు విలువైన సూచనలు అందించారు. శిక్షణ సమయంలో నేర్చుకునే అంశాలను శ్రద్ధగా గ్రహించాలనీ, నూతన నేర న్యాయ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు."పోలీస్ ఉద్యోగం ద్వారా సమాజంలోని వివిధ వర్గాలకు సత్వర న్యాయం అందించడం గొప్ప సంతృప్తిని ఇస్తుంది," అన్నారు సిపి.విధి నిర్వహణలో నిబద్ధతతో వ్యవహరించాలి, పౌరసేవలకు అంకితం కావాలని, ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగించాలని ఆయన సూచించారు. అలాగే, ప్రజలతో మమేకమై పనిచేయడం, బాధితులు ధైర్యంగా ఫిర్యాదు చేయాలనిపించే విధంగా వాతావరణాన్ని సృష్టించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిర, ఎసిపి నరేందర్ గౌడ్, ఎసిపి రమేష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.





## స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో హెల్త్ క్యాంప్

**వారధి న్యూస్, నూతనకల్:** స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం భాగంగా, మండల పరిధిలోని ఎర్ర పహాడ్, యడవెల్లి, తాళ్ళ సింగారం గ్రామపంచాయతిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎల్. చరణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు రాగి చలమయ్య, సుధాకర్, ఏఎన్ఏం యన్. పుష్పలత, ఆశా కార్యకర్తలు, మరియు ఇతర గ్రామ పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ హెల్త్ క్యాంప్ ద్వారా గ్రామస్థులకు వైద్య సేవలు అందించడమే కాకుండా, ఆరోగ్య విషయంలో అవగాహన కూడా కల్పించబడింది.

## సూర్యాపేట మున్సిపల్ సాధారణ సమావేశంలో అభివృద్ధి, ఆరోగ్య సమస్యలపై చర్చ

**వారధి న్యూస్, సూర్యాపేట:** ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం కృషి చేయాలని మున్సిపల్ ఛైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ తెలిపారు. మంగళవారం జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో, సూర్యాపేట మున్సిపాల్టీకి పట్టణ ప్రగతి మరియు ఎస్.డీ.ఎఫ్ నిధులు మంజూరైనప్పటికీ, కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆమె తెలిపారు. నిధులు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.సమావేశంలో అజెండాలో పొందుపర్చిన 13 అంశాలు ఆమోదించబడ్డాయి. జీరో అవర్ సందర్భంగా, కౌన్సిలర్లు తమ వార్డుల్లో ఉన్న సమస్యలను కౌన్సిల్ ముందు ఉంచారు. ముఖ్యంగా, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యలు, చెత్త మరియు ప్లాస్టిక్ కవర్ల కారణంగా డ్రైనేజ్ మురుగునీరు బయటకు రావడం వంటి సమస్యలను చర్చించారు. పబ్లిక్ హెల్త్ డీఈ రమాదేవి మాట్లాడుతూ, ప్రజలలో అవగాహన పెంపొందించడం అవసరమని, డ్రైనేజ్ పై సీసీ ప్యాచ్ వర్క్ లు చేయనున్నట్లు తెలిపారు. అలాగే, ప్రజలు డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్‌లతో బాధపడుతున్నారని, ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందాల్సిన అవసరం ఉందని కౌన్సిలర్లు అభ్యర్థించారు.అంతేగాక, మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే నీటి సమస్యపై కూడా చర్చ జరిగింది. మిషన్ భగీరథ డీఈ రాజేందర్ మాట్లాడుతూ, పట్టణానికి సరిపడ నీటి సరఫరా సమస్య విద్యుత్ అంతరాయాలు మరియు లీకేజీల వల్ల తలెత్తుతున్నట్లు చెప్పారు.



వారధి
తెలుగు దిన పత్రిక



# రాశీ స్టన్నింగ్ పిక్స్



ఢిల్లీ బ్యూటీ రాశీ ఖన్నా.. యూత్ లో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. మద్రాస్ కేఫ్ మూవీతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అమ్మడు.. మనం సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఊహలు గుసగుసలాడే చిత్రంతో హీరోయిన్ గా మారింది. ఆ సినిమాలో తన యాక్టింగ్ తో అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుసగా తెలుగు చిత్రాల్లో యాక్ట్ చేసింది. మధ్యలో విలన్ మూవీతో మలయాళం సినీ ఇండస్ట్రీలో తన లక్ ను టెస్ట్ చేసుకుంది. ఇమైక్కా నొడిగల్ సినిమాతో కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన రాశీ ఖన్నా.. ఓ రేంజ్ లో క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ లో కూడా అడుగుపెట్టి తన సత్తా చాటింది. అలా కోలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్ లో నటిస్తోంది అమ్మడు. ప్రస్తుతం చేతి నిండా ప్రాజెక్టులతో బిజీగా ఉంది. 2024లో ఇప్పటికే యోధ, అరణ్మనై 4 సినిమాలతో పలకరించింది. త్వరలో గోద్రా రైలు దహన కాండ ఆధారంగా రూపొందుతోన్న ది సబర్మతీ రిపోర్ట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది రాశీ ఖన్నా. నవంబర్ 15న విడుదల కానున్న ఆ మూవీలో కీలక పాత్ర పోషిస్తోంది అమ్మడు. తెలుగులో చివరగా పక్కా కమర్షియల్ సినిమాతో సందడి చేసింది. ఆ తర్వాత ఇప్పటి వరకు కనిపించలేదు. ఇప్పుడు తెలుసు కదా మూవీ చేస్తోంది. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న ఆ సినిమాలో కేజీఎఫ్ బ్యూటీ శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. రాశీ ఖన్నా సెకండ్ హీరోయిన్ గా మెరవనుంది. లాంగ్ బ్యాక్ తర్వాత టాలీవుడ్ లో సందడి చేయనుంది అమ్మడు. అయితే కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో మైమరపిస్తుంటోంది రాశీ ఖన్నా. క్లీవేజ్, థైస్ షోతో నెట్టింట ఎప్పటికప్పుడు హీట్ పుట్టించే పిక్స్ షేర్ చేస్తుంటోంది. గ్లామర్ డోస్ బాగా పెంచేసి.. రకరకాల ఫోటో షూట్స్ పోస్ట్ చేస్తూ కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తుంటోంది. తన అందచందాలతో నెట్టింట భారీ ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. తన గ్లామరస్ పిక్స్ తో ఆకట్టుకుంటూ.. కుర్రాళ్ల మతులు పోగుడుతుంటోంది రాశీ ఖన్నా. తాజాగా క్రేజీ పిక్స్ షేర్ చేసింది. ఫ్లోరల్ డ్రెస్ వేసుకున్న బ్యూటీ.. టీ తాగుతూ నేచర్ ను ఎంజాయ్ చేస్తున్న ఫోటో పోస్ట్ చేసింది. మరోసారి థైస్ షోతో సెగలు రేపింది. వేరే లెవల్ లో అందాలు ఆరబోసింది. నవ్వుతోనే మాయ చేసింది. ప్రస్తుతం ఆమె కొత్త పిక్స్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నారు. మేడమ్ సార్ మేడమ్ అంతే అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. లవ్ సింబల్స్ తో కామెంట్ సెక్షన్ నింపేస్తున్నారు. లైకుల వర్షం కురిపిస్తున్నారు.



# 'జటాధర' సెకండ్ పోస్టర్

వైవిధ్యమైన సినిమాలు, పాత్రలతో మెప్పిస్తోన్న నవ దళపతి సుధీర్ బాబు కథానాయకుడిగా రూపొందుతోన్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'జటాధర'. అనౌన్స్‌మెంట్ నుంచి పాన్ ఇండియా సినీ ప్రేక్షకులను ఆకట్టుకుని భారీ అంచనాలు క్రియేట్ చేసుకున్న ఈ చిత్రం 2025 శివరాత్రి విడుదలకు సన్నద్ధమవుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా నుంచి విడుదలైన కొత్త పోస్టర్ సినిమాపై ఎక్స్‌పెక్టేషన్స్‌ను మరింతగా పెంచుతోంది. పౌరాణిక, ఫాంటసీ, డ్రామా అంశాల కలయికగా ఈ చిత్రం తెరకెక్కుతోందని విడుదలైన పోస్టర్ చూస్తుంటేనే అర్థమవుతుంది. అలాగే అందులో సుధీర్ బాబు సరికొత్త లుక్‌తో, శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నారని తెలుస్తుంది. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్ బాబు ప్రొడక్షన్ బ్యానర్‌పై జటాధర చిత్రం ఇండియన్ సినిమాల్లో ఓ బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేసేలా రూపొందుతోంది. ఈ తరహా చిత్రాల రూపకల్పనకు ఇది నాంది పలికేలా కనిపిస్తుంది. సూపర్ నేచురల్ శక్తితో అదరగొట్టే లుక్‌లో సుధీర్ బాబు కనిపిస్తున్నారు. అభిమానులు పోస్టర్‌ను చూసి సినిమాలో తన పాత్ర ఎలా ఉండబోతుందనే దానిపై ఇప్పటికే ఊహాగానాలు చేస్తున్నారు. ఈ విలక్షణమైన సినిమాను ఎప్పుడెప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై చూద్దామా! అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నవ దళపతి సుధీర్ బాబు మాట్లాడుతూ "'జటాధర' ఫస్ట్ లుక్ పోస్టర్‌కు వచ్చిన ఆదరణ చూసి ఆశ్చర్యపోయాను. ఇంత గొప్ప స్పందన రావడంతో సంతోషమేసింది. ఆ సంతోషాన్ని మాటల్లో చెప్పలేను. ఈ సినిమాలోకి అడుగు పెట్టటం అనేది ఓ సరికొత్త ప్రపంచాన్ని నాకు పరిచయం చేసింది. నాకు ఇది ఎప్పటికీ మరచిపోలేని అనుభవం. ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేలా ఉండే అంశాలు ఎన్నో ఈ సినిమాలో ఉండబోతున్నాయి. వాటి గురించి తెలియజేయటానికి, ప్రేక్షకులు ఈ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఎలా ఎంజాయ్ చేస్తారో చూడాలని నేను ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నాను" అన్నారు.



# 'విశ్వం' నుంచి హార్ట్ టచ్చింగ్ సెకండ్ సింగిల్

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'విశ్వం'. రీసెంట్ గా రిలీజైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు మరింతగా పెంచింది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ 'మొరాకో మగువా'కు ట్రెమండస్ రెస్పాన్స్ రావడంతో మ్యూజికల్ ప్రమోషన్స్ చార్ట్ బస్టర్ నోట్ లో స్టార్ట్ అయ్యాయి. ఈ రోజు మేకర్స్ సెకెండ్ సింగిల్ 'మొండి తల్లి పిల్ల నువ్వు' సాంగ్ ని రిలీజ్ చేశారు. చేతన్ భరద్వాజ్ మదర్ ఎమోషన్ ని అద్భుతంగా ప్రజెంట్ చేసే హార్ట్ టచ్చింగ్ నంబర్ గా ఈ సాంగ్ ని కంపోజ్ చేశారు. 'అడుగే తడబడితే.. ఇదిగో.. నీ వెనకే ఉంటానులే.. చిన్నారి తల్లి! కలకో భయపడకు.. ఎపుడూ.. నీ కునుకై ఉంటానులే .. చిన్నారి తల్లి! మొండి తల్లి పిల్ల నువ్వు' అంటూ శ్రీ హర్ష ఈమని రాసిన లిరిక్స్ మనసుని హత్తుకున్నాయి. సాహితీ చాగంటి తన లవ్లీ వోకల్స్ తో కట్టిపడేశారు. మదర్, డాటర్ బ్యాక్ డ్రాప్ లో వచ్చే ఈ సాంగ్ కథలోని ఎమోషనల్ డెప్త్ ని తెలియజేస్తోంది. ఈ పాటలో పాపతో హీరో గోపిచంద్ కు వున్న బాండింగ్ ని రివిల్ చేయనప్పటికీ వారి మధ్య వుండే ఎమోషన్ చాలా రియాసిటీని పెంచింది. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ గా నిలిచింది.